కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 24, జూలై 2025 | 16 పేజీలు




## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్ద పీట



16వ పేజీలో...

## ఈటెలను విమర్శించే స్థాయి

# నీకెక్కడిది..



సెంటిమెంట్ రగిలించి, వంచించి ఎమ్మెల్యే అయ్యావు

రోజుకో పార్టీ మారే అవకాశవాదివి

కౌశిక్‌రెడ్డిపై గౌతంరెడ్డి ఘాటు విమర్శలు

జమ్మికుంట, జూలై 23, ప్రభాతవార్త : బిజెపీ నాయకుడు, మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హుజురాబాద్ నియోజకవర్గ బిజెపీ మాజీ కన్వీనర్ గౌతంరెడ్డి ఘాటు విమర్శలతో తిప్పికొట్టారు. ఈటెల రాజేందర్‌ను విమర్శించే స్థాయి కౌశిక్‌రెడ్డిది కాదని, హుజురాబాద్‌తో తమ నాయకుడికి విడదీయరాని బంధం ఉందని అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులకు మోసం చేసిన చరిత్ర కౌశిక్‌రెడ్డిదని, స్వార్థ ప్రయోజనాల కోసం రోజుకో పార్టీ మారే అవకాశవాదని ఆయన అన్నారు. వైయస్సార్సీపీ నుంచి కాంగ్రెస్‌లోకి, కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లోకి వచ్చి అబద్దాలు, అసత్యాలు, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులతో నియోజకవర్గంలో అలజడులు సృష్టిస్తున్న కౌశిక్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఈటెలను విమర్శించడం దురదృష్టకరమని అన్నారు.

2వ పేజీలో...



### బొగత జలపాతం

## సందర్శన రద్దు...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : గడచిన రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ములుగు జిల్లాలోని వాజేడు వెంకటాపురం మండలాలతో కలసి అంతర్రాష్ట్ర సరిహద్దులలో ఉన్న బొగత జలపాతం, ముత్యం దార జలపాతాలు,కొంగల జలపాతాలు, మామి డిలొద్ది జలపాతాలు, కృష్ణపురం జలపాతాలు పెను ఉధృతితో ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి.

2వ పేజీలో...

## ఉప్పొంగిన బొగత...

ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న బొగత జలపాతం..

అబ్బుర పరుస్తున్న బొగత జలపాత సుందర దృశ్యం..

పర్యాటకులకు నో ఎంట్రీ.. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్ని అప్రమత్తం చేస్తున్న అధికారులు..



2 లో..

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి : ఎమ్మెల్యే కవ్వంపల్లి



16వ పేజీలో...

## మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం



16వ పేజీలో...

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీలత, కమీషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

# ఈటెలను విమర్శించే స్థాయి నీకెక్కడిది

## సెంటిమెంట్ రగిలించి, వంచించి ఎమ్మెల్యే అయ్యావు

## రోజుకో పార్టీ మారే అవకాశవాదివి

## కౌశిక్‌రెడ్డిపై గౌతంరెడ్డి ఘాటు విమర్శలు

**జమ్మికుంట, జూలై 23, ప్రభాతవార్త :**
బిజెపీ నాయకుడు, మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి మాజీ కన్వీనర్ గౌతంరెడ్డి ఘాటు విమర్శలతో తిప్పికొట్టారు. ఈటెల రాజేందర్‌ను విమర్శించే స్థాయి కౌశిక్‌రెడ్డిది కాదని, హుజురాబాద్‌తో తమ నాయకుడికి విడదీయరాని బంధం ఉందని అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులకు మోసం చేసిన చరిత్ర కౌశిక్‌రెడ్డిదని, స్వార్ధ ప్రయోజనాల కోసం రోజుకో పార్టీ మారే అవకాశవాదని ఆయన అన్నారు. వైయస్సార్‌సీపీ నుంచి కాంగ్రెస్‌లోకి, కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లోకి వచ్చి అబద్దాలు, అసత్యాలు, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులతో నియోజకవర్గంలో అలజడులు సృష్టిస్తున్న కౌశిక్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఈటెలను విమర్శించడం దురదృష్టకరమని అన్నారు. 'ఉద్యోగాలు పెట్టిస్తానని నిరుద్యోగులను మోసం చేసిన చరిత్ర నీది. గ్రానైట్ వ్యాపారిని డబ్బుల కోసం బెదిరించింది వాస్తవం కాదా'అని ఆయన ప్రశ్నించారు. అమలుకాని హామీలు ఇచ్చారని, వెయ్యి కోట్ల రూపాయల మేర అభివృద్ధి చేస్తానని నియోజక వర్గ ప్రజలను వంచించాడని, టిఆర్ఎస్ లో చేరి ఎమ్మెల్సీ కాగానే నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అనేకమంది అమాయకులపై తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేశారని, ఇప్పటికి వారు కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి నెలకొందన్నారు. ఈటలను విమర్శిస్తే ఆకాశంపై ఉమ్మేసినట్లేనని, ఈటల రాజేందర్ లేని హుజురాబాద్ ను ప్రజలు ఊహించుకోలేక పోతున్నారని, ఓ మంచి నాయకుణ్ణి దూరం చేసుకున్నామని వేదన చెందుతున్నారని అన్నారు. ఈటల రాజేందర్ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారని ఆపద వస్తే నేనున్నానని భరోసా ఇచ్చారని ఏ పేద కుటుంబం అయినా రాజేందర్ ఉన్నారనే ధీమాతో జీవించారని అలాంటి ప్రజలు నేడు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్‌మీట్ పెట్టి అర్థం పర్థం లేని ఆరోపణలు గుప్పించడం వెనక ఆంతర్యం ఏమిటో ప్రజలకు అర్థమయిపోయిందన్నారు. ఈటల రాజేందర్‌పై గత ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి పార్టీ నుండి పంపించివేసి తదనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో ఈటలను ఓడించాలని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర వందిమాగదులంతా ఇక్కడ తిష్ట వేసి ప్రజలను మభ్యపెట్టినా, కోట్లాది రూపాయలు నీళ్లలా ఖర్చు చేసినప్పటికీ ప్రజలు ఈటల వైపు నిలిచారని, వారి కుట్రలను, ఎత్తుగడలను తిప్పి కొట్టి ఈటలకు బ్రహ్మరథం పట్టి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిన హుజురాబాద్ ప్రజలను ఆయన ఎన్నడూ విస్మరించరని, ఎక్కడ ఉన్నా వారి బాగోగులు పట్టించుకునే ఏకైక నాయకుడు ఈటల రాజేందర్ గారే నని అభివర్ణించారు. నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఆయన అభిమానులు, కార్యకర్తలు సహించబోరన్నారు. అధికారులను బెదిరించడం, గతంలో పోలీస్ స్టేషన్లను పేల్చి వేస్తానని హెచ్చరించడం, అధికారులపై దురుసుగా మాట్లాడడం లాంటి దుందుడుకు చర్యలతో ఇప్పటికే అతనిపై అనేక కేసులు నమోదయ్యాయని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన సందర్భంలో కుటుంబ సభ్యులతో కలిసి కొంగుపట్టి ఓట్లు అడిగినా ప్రజల నుంచి స్పందన రాకపోవడంతో ఎన్నికల ప్రచారం ముగింపు రోజున



తాను గెలిస్తే విజయ యాత్ర కోస్తానని, ఓడితే తన భార్య, బిడ్డలతో ఆత్మహత్య చేసుకుంటానని సెంటిమెంటు డైలాగులతో గెలిచిన నీవు ఈటల రాజేందర్ పై మాట్లాడే నైతికత లేదన్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ నియోజకవర్గాన్ని ఇతర నియోజకవర్గాలకు దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని నేడు కౌశిక్ రెడ్డి కార్లలో తిరుగుతున్న రోడ్లన్నీ ఈటల గారు వేయించినవే అనే సోయి కౌశిక్ కు లేదన్నారు. ఎక్కడ చూసినా ఈటల మార్కు అభివృద్ధి తప్ప మరెవరి ఆనవాళ్లు కానరావన్నారు. మైకు ముందుకొస్తే పూనకం వచ్చినట్టు మాట్లాడడం తప్ప కౌశిక్ కు మరేమీ తెలియదు అన్నారు. తన సొంత మండలం పరిధిలోకి వచ్చే కల్వల ప్రాజెక్ట్ తెగి మూడేళ్లు అవుతున్న కనీసం మమతులు కూడా చేయించ లేని అసమర్థుడు కౌశిక్ రెడ్డి అని అన్నారు. ప్రాజెక్ట్ గండి పడిన కారణంగా రైతులు, ప్రాజెక్ట్ పై ఆధారపడ్డ మత్స్యకారులు ఉపాధి కోల్పోయిన పట్టించుకోవడం లేదన్నారు. గెలిచిన నాటి నుండి ఇప్పటికీ నియోజక వర్గంలో తట్టెడు మట్టి పోయించింది లేదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇంటింటికి వెళ్లి ఇవ్వడం తప్ప కొత్తగా వెలగబెట్టింది ఏమీ లేదన్నారు. ఆ చెక్కులు కూడా గడువు ముగిసిన తర్వాత ఇచ్చి ఇబ్బందుల పాలు చేస్తున్నారని విమర్శించారు. ఈటల రాజేందర్ మల్కాజిగిరిలో ఉన్న హుజురాబాద్ ప్రజల కష్టసుఖాలు సమస్యలు పరిష్కరించడం నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. అలాంటి నేతపై ఎవరి మెప్పు కోసమో విమర్శిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు అన్నారు. మీకు ఈ నియోజకవర్గంలో ఏనాడో నూకలు చెల్లాయని జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఈటల రాజేందర్ అనుచరులే విజయం సాధించడం తథ్యమన్నారు. ఎమ్మెల్యే హుందాతనం కోల్పోయి ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుంది అనుకోవడం మూర్ఖత్వమని ఈటెల సైనికులు కన్నెర్ర చేస్తే గ్రామాల్లో తిరగలేరు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈటల అభిమానులు తమ రాజకీయ భవిష్యత్తు కోసం తన ఇంటికి స్వచ్ఛందంగా వేలాదిగా తరలి వెళితే దానిపై రాద్ధాంతం చేయడం అతడి అవివేకానికి నిదర్శనమన్నారు. ఒక్కో వాహనానికి 25 వేలు ఇచ్చినట్టు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆయన ఒక్క పిలిపిస్తే చాలు వేలాదిగా తరలి వస్తారన్నారని గౌతంరెడ్డి హెచ్చరించారు.

# ఉప్పొంగిన బొగత...

### ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న బొగత జలపాతం..

### అబ్బుర పరుస్తున్న బొగత జలపాత సుందర దృశ్యం..

### పర్యాటకులకు నో ఎంట్రీ..

**భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్ని అప్రమత్తం చేస్తున్న అధికారులు..**

**ప్రభాత వార్త వాజేడు :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వస్తున్న వర్షాలకు కొండలపై నుంచి జాలువారిన వరద నీరు ఒక్కసారిగా బొగత జలపాతం లోకి చేరడంతో బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుంది. చూపరులకు కనువిందు చేసే విధంగా బొగత ప్రవహిస్తుండడంతో సామాజిక మాధ్యమాల్లో బొగత జలపాతం విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ములుగు జిల్లా ఏజెన్సీలో భారీగా వర్షం కురుస్తోంది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చికుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం పరవళ్లు తొక్కుతుంది. గత కొద్ది నెలలుగా నీరు లేక వెలవెలబోయిన బొగత జలపాతం ఒక్కసారిగా జలకళ సంతరించుకుంది. బొగత జలపాతం అందాలు ప్రజలను అబ్బుర పరుస్తూ కనువిందు చేస్తున్నాయి. సందర్శనకు అనుమతి లేకపోవడంతో బొగతా జలపాతం వైపు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వాటర్ ఫాల్స్ వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. భారీగా వరద వస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పర్యాటకులను అనుమతించడం లేదని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటికి రావడానికి సాహసం చేయడం లేదు. వాజేడు మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో వర్షాలు



విపరీతంగా కురవడంతో, డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతోంది. దీంతో ఆ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. వాజేడు మండలం పేరూరులో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# బొగత జలపాతం సందర్శన రద్దు...

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** గడచిన రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ములుగు జిల్లాలోని వాజేడు వెంకటాపురం మండలాలతో కలసి అంతర్రాష్ట్ర సరిహద్దులలో ఉన్న బొగత జలపాతం, ముత్యం దార జలపాతాలు, కొంగల జలపాతాలు, మామి డిలొద్ది జలపాతాలు, కృష్ణపురం జలపాతాలు పెను ఉధృతితో ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో జలపాతాల సందర్శకు వచ్చే పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా జలపాతాల సందర్శన మూసి వేయడం జరిగిందని, ఈ జలపాతాలను సందర్శించడానికి ప్రస్తుతం అనుమతి లేదని, ఈ సలహాను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించి, అవసరమైన అటవీ శాఖ, పోలీసు శాఖలలో కేసు నమోదు చేయడం జరుగుతుందని, తిరిగి పై జలపాతాలను సందర్శించే తేదీలను తర్వాత ప్రకటిస్తామనీ జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### జిల్లా ఎస్పీ డా శబరిష్.పి ఐపిఎస్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త** భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డా శబరిష్.పి ఐపిఎస్ ప్రకటనలో తెలియచేసారు. రాష్ట్రంలో వారం రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున లోతట్టు ప్రాంతాలలో గోదావరి పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్‌ఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని తెలిపారు. వరద ప్రవాహాల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని సూచించారు. జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కోనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డిడిఆర్ఎఫ్) బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విపత్కార పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని డయల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలె : మంత్రి సీతక్క

### ఉధృతంగా ప్రవహిస్తున్న జలగ లంచ.. జంపన్నవాగు

### వరదతాకిడికి గురైన గోడ.. రాకపోకలకూ అంతరాయం లేకుండా చర్యలు

**మేడారం ప్రభాతవార్త (జూలై 23) :** ఏజెన్సీలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు ప్రవహిస్తున్నాయి. ఈక్రమంలో విషయం తెలుసుకోని తాడ్వాయికి సమీపంలో ఉన్నటువంటి జలగలంచ ఉధృతంగా ప్రవహిస్తున్న ఆవాగును సందర్శించారు. వాగుప్రవాహాన్ని పరిశీలించి మళ్లీ ప్రమాదం పొంచి ఉందన్నారు. వాగు ప్రవాహం బాగా ఉందని, వర్షం పెరిగితే ఆపద వస్తుందన్నారు. ఈవాగువల్లనే గతంలో కూడ రాకపోకలు నిలివాయన్నారు, తాడ్వాయి, పస్రా పోలీసు అధికారులు అప్రమత్తంతో సేవలందించి కాపాడారన్నారు. మేడారం, దాని పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మంత్రి సీతక్క, మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి సూచించారు. జంపన్నవాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. గతంలో జరిగినట్లుగా కాకుండా ముందు జాగ్రత్తగా ఉంటె ఆపదరాకుండా ఉంటుందన్నారు. ఊర్‌ట్టం తూముల వాగుపొటెత్తుంది. దీనివలన కూడ జంపన్నవాగు వరం పెరుగుతుందన్నారు. వాగుల ప్రవాహం ఎప్పుడు పెరిగేది తెలవదని సూచించారు. లోతట్టులోని ప్రజలు అదికారులకు సమాచారాన్ని తెలిపితె అందుబాటులోకి వస్తారని తెలిపారు. అధికారులు అందుబాటులో ఉండాలె.. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. అన్నిశాఖల అదికారులు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు. వాగులు పొంగడం రహదారులు పైవాహనాలు నిలిచి పోవడం విపత్కర సంఘటనలు చోటుచేసుకుంటాయని తెలిపారు. అందుబాటులో ఉంటె సమాచారం అందగానే సందర్శించి ఆదుకోవడం చేయవచ్చును. కలెక్టర్‌కు సమాచారం అందిస్తే ఇంకా బాగుంటుందన్నారు. వర్షాలు తగ్గితే పర్వాలేదు కాని పెరిగితె లోతట్టు గ్రామాలు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. అన్నిమండలాల్లో అధికారులు అలర్ట్‌గా ఉన్నట్లయితె సంఘటన వద్దకు వెల్లవచ్చున్నారు.





## బస్సును ప్రారంభించి... అందులోనే ప్రయాణించి...

### సందడి చేసిన మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్

గూడూరు, జూలై 23, ప్రభాతవార్త

మారుమూల గిరిజన గ్రామాలను కలుపుతూ నూతనంగా ఆర్టీసి బస్సును ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ గంట పాటు అందులోనే ప్రయాణించి అందరిలో జోష్ నింపారు. మహబూబాబాద్ ఆర్టీసి డిపో వారి ఆధ్వర్యంలో నర్సంపేట రూట్‌లోని నక్కబండ స్టేజి నుండి ఎర్రకుంటతండా, కొంగరగిద్ద, మట్టెవాడ, ఊట్ల, కొమురంభీం, మచ్చర్ల గ్రామాల మీదుగా గూడూరుకు కొత్తగా బస్సును నడిపేందుకు నిర్ణయించిన అధికారులు బుధవారం ఆ సర్వీస్ ప్రారంభానికి ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ నక్కబండ స్టేజి వద్ద పచ్చ జెండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఆయన కూడా అదే బస్సులో ఎక్కి గూడూరు వరకు ప్రయాణించారు. మార్గమధ్యంలోని అన్ని గ్రామాల వద్ద గ్రామస్తులు, మహిళలు ఆర్టీసి బస్సుకు, ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మట్టెవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమం ఎమ్మెల్యేను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డిపోమేనేజర్ శివప్రసాద్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ఎంజెపి గురుకుల పాఠశాల, ప్రభుత్వ వైద్యశాల తనిఖీ

రేగొండ జూలై 23 ప్రభాతవార్త :


విద్యా వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి



బాపూలే గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ అపర్ణకు సూచించారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. వంటకు ఉపయోగించే కూరగాయలు,



పప్పులు, మాంసం నాణ్యత పాటించాలని అన్నారు. ఏదేనిన సమస్య ఏర్పడితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురుకుల పాఠశాలలో కూరగాయలు నిల్వ ఉంచడానికి ప్రత్యేక ర్యాక్ లు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించారు. ఎలాంటి జబ్బులతో ఆసుపత్రికి వస్తున్నారు అని దయచేసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలందిస్తేనే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్



వార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన వారి వివరాలు వెంటనే పై అధికారులకు తెలుపాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన ముదస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని



పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇంచార్జి డిఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఆసుపత్రి వైద్యులుడా హిమబిందు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిసిఓ స్వప్న, ఏటీపీ సాగర్, ఉపాధ్యాయులు రాజేందర్, అశోక్, సందీప్, మానస, రాజేంద్ర ప్రసాద్, ప్రవీణ్ కుమార్, సంజీవ, సతీష్, అక్బర్, శ్రీనివాస్, మహేందర్, పిఈటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో జిల్లా కలెక్టర్ తనిఖీలు

### వైద్యశాల, పాఠశాలల పరిశీలన

గూడూరు, జూలై 23, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం గూడూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలను, విద్యా సంస్థలను తనిఖీ చేసారు. తొలుత స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి విభాగాన్ని, ఇన్ పేషంట్ వార్డును, ఫార్మసీ కౌంటర్‌ను పరిశీలించారు. విధి నిర్వహణలో ఉన్న వైద్యులతో మాట్లాడి రోగులకు అందిస్తున్న సేవల గురించి, అందుబాటులో ఉన్న మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషంట్లుగా వైద్యం పొందుతున్న వారితో కూడా కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఓపి విభాగంలో రిజిష్టర్లను తనిఖీ చేసారు. ఈ వర్షాకాలం సీజన్‌లో వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు ముందంజలో ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అక్కడి నుండి బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకులాన్ని కలెక్టర్ సందర్శించారు. గురుకులం పరిసరాలను, తరగతిగదులను, డార్మెటరీలను, స్టోర్‌రూంను, కిచెన్‌రూంను క్షుణ్ణంగా పరిశీలించారు. మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతిగదుల్లోకి వెళ్లి నేరుగా విద్యార్థినులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన కలెక్టర్ వారికి పలు ఆదేశాలు జారీ చేసారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ నిత్యం సానిటేషన్ నిర్వహించాలని, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ విధంగా నిర్వహించాలని సూచించారు.



## గోదావరి జలాలు అందించి పంటపొలాలను కాపాడుతాం

### - అశ్వరావుపల్లి రిజర్వాయర్‌నుంచి నీటి విడుదల

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, జూలై 23 ప్రభాతవార్త :



దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గం లోని ప్రతీఎకరానికి సాగునీరు అందిస్తామని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి రైట్ మెయిన్ కెనాల్" చిటకోడూరు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేసి షేటర్లు ఓపెన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటి వరకు సరైన వర్షపాతం నమోదు కాలేదన్నారు. రైతులు నార్లు వేసుకొని వర్షంకోసం ఎదురుచూస్తున్నారని, రైతులు నాట్లు వేసుకోవడానికి సాగునీరు అందించడానికి నేడు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల పంటలను కాపాడేందుకు ఆన్, ఆఫ్ పద్ధతిలో 10రోజులపాటు వీటిని విడుదల చేసి మరో పది రోజులు నీటి విడుదల చేసి ఆపనున్నట్లు తెలిపారు. ఈవిధంగా పంటలకు సాగు నీరు అందిస్తామని ఇందుకు రైతులు సహకరించాలని తెలిపారు. ప్రతీ రోజు గోదావరి నుండి నీటిని లిఫ్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నామని, ఏదేమైనా రైతుల పంటలకు నీరు అందించి పంట పొలాలను కాపాడే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు. మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, గుడివంశీధర్‌రెడ్డి, బొల్లంఅజయ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బచ్చన్నపేట, జూలై 23 ప్రభాతవార్త :

బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు జనగాం నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి



జన్మదినం సందర్భంగా బచ్చన్నపేట చౌరస్తాలో కేక్‌కట్ చేసిన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

కోరుట్ల, (ప్రభాతవార్త) :

కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన రుద్ర వేణుగోపాల్ మన వ్యక్తి నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న సమాచారం మేరకు తనిఖీలు చేయగా నకిలీ సర్టిఫైడ్ తో పాటు వ్యక్తిని అరెస్టు చేసినట్లు కోరుట్ల సిఐ సురేష్ బాబు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లోని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ ఆదర్శనగర్కు చెందిన రుద్ర వేణుగోపాల్ అనే వ్యక్తి పోచమ్మ వాడ లో మంత్ర ఆన్లైన్ సెంటర్ నడిపిస్తూ గత రెండు సంవత్సరాల నుండి ఫోటోషాప్ ద్వారా దొంగ సర్టిఫికెట్లు ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ మెమోలు, నకిలీ డెత్ సర్టిఫికెట్లు తయారు చేస్తూ అవసరం ఉన్నవారికి వాటిని అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం కోరుట్ల, సిసిఎస్ జగిత్యాల పోలీసులు జాయింట్గా, నిందితుడి షాప్, మంత్ర ఆన్లైన్ సెంటర్ పైనా ఆకస్మిత దాడి



చేశారు. నిందితుడు వేణుగోపాల్ నీ పట్టుకొని అతని వద్ద నుండి 106 నకిలీ సర్టిఫికెట్లు 10వ, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎక్స్పీరియన్స్, బర్త్, డెత్ సర్టిఫికెట్స్, ఒక కంప్యూటర్ ఒక ప్రింటర్ పేపర్ కటింగ్, మిషన్, లామినేషన్ మిషన్, ఒక మానిటర్ స్వాధీన పరుచుకున్నారు. అతని మీద కేసు నమోదుచేసి, నిందితున్ని రిమాండ్ కి తరలించారు. ఈ దాడి చేసి నిందితున్ని పట్టుకున్న ఎస్ఐ చిరంజీవి సిసిఎస్ఐ శ్రీనివాస్, రాజు , సిబ్బంది సాజిద్, వినోద్, సురేష్, కమలాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సభ

మేడిపల్లి, (ప్రభాతవార్త) :



స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బుధవారం మండల కేంద్రంలోని పిఎసిఆర్ గార్డెన్లో మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు రేడ్డబోయిన గోపి, జగిత్యాల జిల్లా కిషన్ మోర్చ అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పని చేయాలని కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. గ్రామ పంచాయితీలకు 90 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల గురించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు, యూరియా, డిఏపి ఎరువులపై కేంద్రం ఇస్తున్న సబ్సిడీల గురించి గడప గడపకు తిరిగి ప్రతి ఒక్కరికి వివరించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు జాయింట్ కన్వీనర్ దశరథ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు మ్యాకల రాజు, బత్తుల రమేష్, తౌటి తిరుపతి రెడ్డి, మామిడి సత్తమ్మ ధర్మారెడ్డి, కాటి పెల్లి జగన్రెడ్డి, కొప్పెర లింగారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కన్వీనర్ నీలం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎం అచ్యుతానందకు నివాళులు

కోరుట్ల టౌన్, (ప్రభాతవార్త) :

వామపక్షాలు సిపిఎం పార్టీ కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానంద పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేని సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్నా విశ్వనాథం అన్నారు. బుధవారం రోజున సి ప్రభాకర్ భవన ఆవరణలో వామపక్ష ఉద్యమ నేత సిపిఎం కేరళ మాజీ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈ దేశంలో ఉద్యోగ కార్మిక రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల అవగాహన కలిగి వాటిని పరిష్కరించే దిశగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి అనేక హక్కులు సాధించి పెట్టిన ఘనత సీఎంకు దక్కిందన్నారు. వారులేని లోటు కమ్యూనిస్టు పార్టీకి వాపక్ష ఉద్యమాలకు తీరంలోటని వారి ఆశయ సాధనకు



చేద్దామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నేత తిరుపతి నాయక్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, సిఐటియు జిల్లా నాయకుడు కొంచెం తిరుపతి, పోపాలు,టిడిపి నేత పాతర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల సందర్శన

కోరుట్ల టౌన్, (ప్రభాతవార్త) :



కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులను కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ విధానంపై, ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వకుంటే జరిగే అనర్థాలను మున్సిపల్ కమీషనర్ రవీందర్ వివరించారు. డి.ఆర్.సి.సి ( డ్రై రీసోర్స్ కలెక్షన్స్ సెంటర్) నీ సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యుల కు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలియజేస్తూ తడి చెత్త నుండి ఎరువుల తయారీ గురించి, పొడి చెత్తను డి.ఆర్.సి.సి లో ఏ విధంగా వేరు చేస్తారు, పొడి చెత్తను రీసైక్లింగ్ కు ఏ విధంగా పంపిస్తారు అనే విషయం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్ , అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ, అకౌంటెంట్ ఆఫీసర్ శివ, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి , సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,టీ.ఎం.సి శ్రీరామ్, సి.ఓ లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కోరుట్ల డిపోలో మహాలక్ష్మి సంబరాలు

కోరుట్ల, (ప్రభాతవార్త) :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఈ మేరకు మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంపై రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుతున్నట్లు వైస్ చైర్మన్, ఎండి తెలిపారు. ఎం.డి ఆదేశాల మేరకు కోరుట్ల డిపోలో మహాలక్ష్మి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జీవాకర్ రెడ్డి ప్రతిరోజు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, విద్యార్థులు, కూరగాయలు అమ్మే మహిళలు ను సత్కరించి వారికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులతో మహాలక్ష్మి పథకంపై వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించి, చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా బహుమతులు అందజేశారు. మహిళలు మహాలక్ష్మి పథకంపై వారి యొక్క సందేశాన్ని చాలా చక్కగా వారి మాటల్లో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డిపో మహిళా ఉద్యోగులు, ఆఫీస్, ట్రాఫిక్, గ్యారేజ్, సూపర్వైజర్ లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## బెహరాన్ దేశంలో యూసుఫ్ నగర్ వాసి ఆత్మహగ్ర్యామానికి చేరిన మృతదేహం

కోరుట్ల రూరల్, (ప్రభాతవార్త) :



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన బత్తిని రమేష్ గౌడ్(43) జీవన ఉపాధి కోసం బెహరాన్ దేశానికి గత 14 సంవత్సరాలుగా వెళ్లి వస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. గత కొంతకాలంగా రమేష్ కు ఆరోగ్య రీత్యా పలు సమస్యలు ఎదుర్కోవడం వల్ల మానసికంగా కలత చెంది జూలై 17న బెహరాన్ దేశంలో ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఆయన మృతదేహం బుధవారం యూసఫ్ నగర్ గ్రామానికి చేరుకుంది. దీనితో మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం గల్ఫ్ దేశాలలో చనిపోయిన కార్మికులకు ఇచ్చే ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఆ కుటుంబానికి అందే విధంగా చూస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ తెలిపారు. ఆయన మృతి పట్ల మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఎస్ఐ శ్రీధర్ రెడ్డిని సన్మానించిన కుర్మ సంఘ సభ్యులు

భీమారం, (ప్రభాతవార్త):



ఉమ్మడి మేడిపల్లి మండల నూతన ఎస్సై శ్రీధర్ రెడ్డిని మండలంలోని మోత్కరావుపేట గ్రామానికి చెందిన కురుమ సంఘ సభ్యులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఏనుగుల లచ్చయ్య, నాగం గంగామల్లయ్య, భైర మొదయ్య, భూమల్ల మహేష్, బండారి మహేష్, ఎగుర్ల మధు పాల్గొన్నారు.

## కోరుట్ల సర్కిల్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్

కోరుట్ల, (ప్రభాతవార్త) :



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డిఎస్పి ఏ.రాములు పర్యవేక్షణలో, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు ఆధ్వర్యంలో కోరుట్ల సర్కిల్ లెవెల్ లో ఆంటీ డ్రగ్ ఎవేర్నెస్ లో భాగంగా సర్కిల్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఎస్ఐలు ఎమ్. చిరంజీవి, జే. నవీన్ కుమార్, ఎం.శ్రీధర్ రెడ్డితో పాటు, మండల వాలీబాల్ క్రీడాకారులు పాల్గొనగా, విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రైజులు అందజేసి, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఈటి గంగాధర్, లక్ష్మీనారాయణ, ఇతర పిఈటిలు, సీనియర్ క్రీడాకారుడు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ పోరాట యోధులకు తీపి కబురు

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:*

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన సత్యాగ్రహులకు కేంద్ర ప్రభుత్వం త్వరలోనే తీపి కబురు అందిస్తుందని భారత సురక్ష సమితి రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం భారత సురక్ష సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం స్థానిక వీకేబి ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన సత్యాగ్రహులను స్వాతంత్ర సమర యోధులుగా కేంద్ర ప్రభుత్వం త్వరలో మనకి పెన్షన్ విధానం అమలు చేస్తుందని అన్నారు. నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం దేశంలో ఎమర్జెన్సీ ని విధించి పౌర హక్కులను కాలరాసిందన్నారు. ఎంతోమంది ప్రతిపక్ష నాయకులను, మేధావులను, యువకులను, కవులు, కళాకారులు, జర్నలిస్టులను జైల్లో నిర్బంధించి



ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఎంతో మంది యువకులు పోరాడి విజయం సాధించారని తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని భారత ప్రభుత్వం కేబినెట్ తీర్మానం చేసిందని, త్వరలోనే స్వాతంత్ర సమర యోధులను ఏ విధంగా గుర్తిస్తున్నరో అదే విధంగా ఎమర్జెన్సీ యోధులను కూడా గుర్తిస్తారని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో నే అభివృద్ధిఅభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం లోని అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 11వ వార్డులో బుధవారం 20లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ. డబల్ బెడ్ రూం ఇండ్ల మోలిక సదుపాయాలు కల్పించాలని 20 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి మంజూరు చేయటం జరిగింది. డబల్ బెడ్ రూం కాలనీలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కు పైప్ లైన్, నీళ్ళు సదుపాయం కూడా కల్పించడం జరిగింది. గాంధీనగర్ లో 18 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయటం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గాయి..16 కోట్ల తో జగిత్యాల తిప్పన్న పెట్ రోడ్డు మంజూరు చేయటం జరిగింది. 11వ వార్డులో మహిళ సంఘం భవన నిర్మాణం కోసం కృషి చేస్తా...ధరూర్ క్యాంప్ లో 5 కోట్ల తో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం చేపట్టడం



జరిగింది. ప్రజలందరి సహకారం తో జగిత్యాల అభివృద్ధి సాధ్యం. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు ఆడువాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ బాలే లత శంకర్, పడిగెల చంద్రయ్య, నక్క గంగాధర్, పరంకుశమ్ క్రాంతి, రూట్ల రాజేష్, సుజయ్, బొల్లరపు మహేష్, గజ్జెల శంకర్, మాజీ కౌన్సిలర్లు, వార్డు నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జగిత్యాల డిపో వారి ఆధ్వర్యంలో మహాలక్షి ్మ పథకంలో భాగంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు 6680కోట్ల ప్రయాణ ఛార్జీలు అదా చేసుకున్న సందర్భంగా కొత్త బస్టాండ్ లో ఘనంగా నిర్వహించిన సంబురాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహాలక్షి ్మ పథకాన్ని అమలులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్కు దక్కుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగిం చుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు



మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తు న్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

*...బీర్ పూర్ ప్రభాత వార్త.*

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ బీర్పూర్ మండల శాఖ అధ్యక్షుడు ఆడేపు నర్సయ్య అధ్యక్షతన తుంగూరు గ్రామంలో బుధవారం రోజు స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ సీనియర్ బిజెపి నాయకులు బిజెపి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ అనుమల్ల కృష్ణ హరి , జిల్లా కన్వీనర్ బెజ్జరపు ప్రవీణ్, హాజరై స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కొరకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కృష్ణ హరి, ప్రవీణ్ నరసయ్య లు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉండాలని గ్రామాల్లో అభివృద్ధి పనులకు, గ్రామీణ ప్రాంత వాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వమేనని కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తుందా నిధుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేసి అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరించాలని గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి గ్రామస్థాయి వార్డు మెంబర్ నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి అభ్యర్థుల గెలిపియంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, దేశంలో కార్యకర్తల బలం ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. బిజెపి పార్టీ కార్యకర్తల పార్టీ అని వారి కష్టం ఎప్పుడు మర్చిపో దని అన్నారు. భారత ప్రధాని మోడీ సర్కార్ పేద ప్రజలకు మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మోసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఇచ్చిన హామీలు ఏవి కూడా అమలు చేయడం లేదని దేశంలో దేశ రక్షణకు పోరాటం చేసే పార్టీ బిజెపి పార్టీ అని దేశ రక్షణకు ప్రజారక్షణకు అనునిత్యం కృషి చేస్తున్న పార్టీ బిజెపి అని ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వ పథకాలే మన బలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆడేపు నరసయ్య, ఉపాధ్యక్షులు ఘర్కకుర్తి రమేష్, కందుకూరి లక్ష్మణ్, బండారి రవి, సీనియర్ నాయకులు శ్రీపతి రమేష్, ఆడేపు రమేష్ , భూమేష్, ప్రతాప్, హరీష్, శ్రీనివాస్, రంజిత్, గంగాధర్, నరసయ్య, లింగన్న, స్వామి, లక్ష్మణ్, మరియు వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు



# జగిత్యాల వార్త



## కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులకు కౌన్సిలింగ్

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:*

కన్న తల్లి, దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కారుణ్య నియామకం పై ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటున్న వారికి తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని జగిత్యాల పట్టణం, ధర్మపురి, సారంగపూర్, భీమారం, కోరుట్ల, ,మెట్ పల్లి, మండలాలకు చెందిన ఆ కారుణ్య నియామక ఉద్యోగులైన ఆ కొడుకులను ఆ వృద్ధ తల్లిదండ్రుల ,వారి కుటుంబ సభ్యుల అభ్యర్థన పై హరి ఆశోక్ కుమార్ పిలిపించారు. కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని, కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉన్నతాధికారి వారిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్, ఆ తర్వాత ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చారు. ఈ కౌన్సిలింగ్ అనంతరం ఆ తల్లిదండ్రులకు ,కొడుకులకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తరపున బోజన సౌకర్యం కల్పించారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తో పాటు ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, పి. హన్మంత రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, పబ్బా శివానందం, రాజ్ మోహన్, పి. ఆశోక్ రావు, విఠల్, ఎం. డి. యాకూబ్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వతంత్ర సమరయోధుల జయంతి వేడుకలు.

*.బీర్ పూర్ ప్రభాత వార్త.*



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున స్వాతంత్ర సమరయోధులు బాలగంగాధర్ తిలక్ ఆజాద్ చంద్రశేఖర్ గారి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను వారి జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సమర్పణ భావం ఏర్పరచుకోవాలని సమాజసేవలో దేశ సేవలో భాగస్వాములవుతూ దేశభక్తిని చాటాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సంగనభట్ల సునీల్ కుమార్ సహోపాధ్యాయులు సంగనభట్ల అనురాధ ,గంప కిరణ్ కుమార్ ,బోయినిపెల్లి చంద్రశేఖర్ వోడ్నాల రాజశేఖర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుడు రియాజ్ మామ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల పట్టణంలోని 31 వ వార్డు జెండ మైలలో మాజీ ముస్లిం మైనార్టీ సదర్ రియాజ్ మామ మరణించగా వారి నివాసంలో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వారి వెంట. మాజీ కౌన్సిలర్స్ మన్సూర్ , మున్న బాయ్ , కమల్ , మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు నెహాల్ , కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ చాంద్ పాషా రియాజ్ తదితర నాయకులు ఉన్నారు...

## మహిళల కు ఆసరాగా మహాలక్ష్మి పథకం

డిఎస్పీ రాములు.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్ లలో మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వారికి ఆసరాగా నిలుస్తోంది అని మెటుపల్లి డిఎస్పీ రాములు అన్నారు.పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి,రూ. 6680 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా మణులందరికీ ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతూ..ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్ అధ్యక్షతన బుధవారం సంబరాలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్ పల్లి డిఎస్పి రాములు పాల్గొన్నారు.ఈసందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత ప్రయాణం పేద మధ్యతరగతి మహిళలకు ఎంతో ఆసరా అందిస్తుందని తెలిపారు. డిపో మేనేజర్ దేవరాజ్ మాట్లాడుతూ..మెట్ పల్లి డిపో కు సంబంధించిన బస్సు లలో కోటి యాభై లక్షల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని పూర్తి చేశారని అన్నారు.అనంతరం డీఎస్పీ రాములు మాట్లాడుతూ.. తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం మహిళా మణుల కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ లబ్ధి పొందుతున్నారని,ఆర్టీసీ ప్రయాణం పూర్తి భద్రతతో కూడుకున్న ప్రయాణమని,మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళలు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్టీసీ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు ప్రయాణికులు, విద్యార్థినిలు,మెప్మా ఆర్పి లు,తదితరులు పాల్గొన్నారు.




## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర

సిఐ అనిల్ కుమార్.



**మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:** నేరాలు, దొంగతనాల నియంత్రణకై సీసీ కెమెరాల పాత్ర ఎంతగానో దోహదపడతాయని మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనిల్ కుమార్ అన్నారు.పట్టణం లోని వెండి బంగారం వ్యాపారస్తులతో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా పట్టణంలో దొంగతనాలు,నేరాల నివారణలో భాగంగా సిఐ వి.అనిల్ కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్ లు సీసీ కెమెరాల ఆవశ్యకత గూర్చి వ్యాపారస్తులకు వివరించారు.అలాగే వ్యాపారులు అందరి భాగస్వామ్యంతో పట్టణం లోని బంగారం షాప్ లు,పరిసర ప్రాంతాలన్నీ అత్యాధునిక సీసీ కేమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించగా..దీనికి వ్యాపారస్తులందరు అత్యాధునిక సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావడం జరిగిందని తెలిపారు.ఈసమావేశంలో మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు,బిజ్జారపు నవీన్,కార్యదర్శి తిప్పర్తి వెంకటేష్, కోశాధికారి ఇల్లెందుల ఉదయ్, సిల్వర్ జ్యువెలర్స్ మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెజ్జారపు రఘునాథ్,ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమల చారి, కోశాధికారి తునికి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్,ప్రముఖ వ్యాపార సంఘం సభ్యులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

## విష జ్వరాలు సోకకుండా పారిశుద్ధ పనులు కమిషనర్ మోహన్



మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

విష జ్వరాలు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ మోహన్ సూచించారు. ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని మున్సిపాలిటీ పరిధి లోని 9వ వార్డులో మరియు 20వ వార్డులో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించినారు కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ 9వ వార్డులో మరియు 20వ వార్డులో మురికి కాలువల వెంబడ పిచ్చి గడ్డి పెరిగిపోయినందున ఆ గడ్డిని తొలగిస్తున్నామని మురికి కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందని ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వర్షపు నీరు నిలువకుండా చూసుకోవాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సానిటరీ రెస్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి మున్సిపల్ కమిషనర్ మోహన్.

మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల యొక్క నిర్మాణాలను మున్సిపల్ కమిషనర్ మోహన్ బుధవారం పరిశీలించారు.ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపిక కాబడిన లబ్ధిదారులందరూ తమ యొక్క ఇంటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించుకోవాలని,అలాగే ప్రారంభించిన వారు ప్లిన్త్ భీమ్ లెవెల్ వరకు పూర్తి చేసిన వారికి ఒక లక్ష రూపాయలు జమ అవుతాయని,ఇట్టి విషయము లబ్ధిదారులందరూ గమనించి వారి యొక్క ఇందిరమ్మ ఇండ్ల ఇంటి నిర్మాణాలను వెంటనే మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు 12 లక్షల రూపాయల నిధులతో నూతనంగా అంగన్వాడి భవనాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంల మాజీ ఎంపీపీ నోము లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జెడిసుమన్, జాజాల జగన్ రావు ఎడపల్లి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గసికంటి కుమార్ కళా రంగంలో మరింత రాణించాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్




చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన మావురాల ఎల్లమ్మ ఫేం గాయకుడు గసికంటి కుమార్ ఇటీవల ప్రముఖ గాయని మంగ్లీ కుమార్ నటించి ఆటపాటలతో అలరించి మావురాల ఎల్లమ్మ పాటకు మంచి గుర్తింపు రావడంతో ఆయన కళా రంగంలో మరింతగా రాణించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు.కరీంనగర్ జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిలో వెలిసిన మాణిక్యం గసికంటి కుమార్ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇదివరకు ప్రముఖ కవి గాయకులు గోరేటి వెంకన్న వందేమాతరం శ్రీనివాస్ సుద్దాల అశోక్ తేజ గార్లతో మన్ననలు పొందారు. ఇప్పుడున్న సమాజంలో మద్యం మత్తు కు బానిసైపోతున్నారు చెడు వ్యసనాలకు అలవాటు పడిపోతున్నారు.అలాగే కలలపై మొగ్గుచూపితే ప్రతిభవంతులైతారు రానున్న రోజులలో తెలంగాణ యాస భాష పాటలు తెలంగాణ రాష్ట్రానికి సినిమా రంగానికి ఆదర్శంగా నిలిచాయి. జానపదం పాటలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జానపద ఆట పాటల తెలంగాణ సాంప్రదాయాలు దేశానికి ఆదర్శంగా మిగిలాయి గ్రామం నుండి జిల్లా జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన గసికంటి కుమార్ మీరు సినిమాలలో రాణించాలని ఆయన కోరారు ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాట్లాడారు అభినందిస్తూ శాలువాతో సన్మానించారు.

## పలు మృతుల కుటుంబాలకు పరామర్శ

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కోరుట్ల లో పిన్ని చేతిలో హత్యకు గురైన ఆకుల హితిక్ష, కథలపురం మహేష్,కోరుట్ల మండలంలోని అయిలపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పొట్ట కార్తీక్ తండ్రి తదితరులు మరణించగా వారి సభ్యులను పరామర్శించి, రూ. 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు దారిశెట్టి రాజేష్, టేకుల నరేష్లతో పాటు నాయకులు, కార్యకర్తలున్నారు

## ఘనంగా బోనాల పండుగ

మల్లాపూర్ ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ లో ఆషాడ మాసం చివరిదినం సందర్భంగా బుధవారం రోజున ప్రిన్సిపల్ బండి సత్యనారాయణ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బోనాల పండుగ సందర్భంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆడి పాడి నృత్యాలతో ఎంజాయ్ చేయడం జరిగింది అదే విధంగా ఇంటి దగ్గర నుండి బోనానికి సంబంధించిన అన్ని వస్తువులు తీసుకొని వచ్చి.. కాలేజీలో బోనం వండి కాలేజీ పరిసాలలో గల పోచమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజిత ,రాజని, రాజేష్, శ్రీనివాస్, రాజేందర్, సంతోష్. బోధన మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను గవర్నర్ తక్షణమే ఆమోదించాలి.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్.

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర ఉన్నందున గవర్నర్ తక్షణమే ఆమోదించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం నిర్ణయం తీసుకోవడం జరిగింది అటి బిల్లును గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్నందున తక్షణమే ఆమోదించాలని గవర్నర్ను కోరారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం



గంభీరావుపేట,(ప్రభాతవార్త):
స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో ప్రతిభ చాటి పోటీలకు ఎంపికైన గంభీరావుపేట మండల దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను బుధవారం సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు విద్యార్థులను అభినందించి రూ. 5 వేల ఆర్థిక సహాయం వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రభుత్వ పాఠశా లలో చదువుకుంటూ కొత్త కొత్త ఆవిష్కరణ లో భాగంగా క్లీనింగ్ మిషన్ ఆవిష్కరణ చేసిన మాలోత్ సుప్రియ, ఈరవేణి మధుప్రియ, శ్రీ చైత్ర లకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. దేశ రాజధాని ఢిల్లీలో సైన్స్ ఎగ్జిబిషన్లో ఈ కొత్త ఆవిష్కరణను ఈ విద్యార్థులు ప్రదర్శించడం పాఠశాలకు మండలానికి జిల్లాకే గర్వకారణం అన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డురాదన్నారు. విద్యార్థులు తమకిష్టమైన రంగాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం మంది బడుగు బలహీన వర్గా పిల్లలే చదువుకుంటున్నారని, వారందరికీ ప్రభుత్వము అన్ని విధాల వసతులు కల్పిస్తుందని తెలిపారు. బీద విద్యార్థుల చదువుకు ఆటంకం లేనివిధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించిందని వాటిని ప్రతి సద్వినియోగ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, సైన్స్ టీచర్ సంపత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి హమీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, నాయకులు భూమరాజాం, అజ్మీర భాస్కర్ లతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## వ్యక్తిగత విషయాలతో మా నాయకులు కే కే ను అంటే ఊరుకోం

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూత శ్రీనివాస్ పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాయతి బాలు అనే రిపోర్టర్ తన వ్యక్తిగత విషయాలను మనసులో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ను ఉద్దేశించి ఉపాధ్యాయ బదిలీలు, దళితుల విషయాలను మాట్లాడుతున్నారని, రాజకీయాలను వేరుగా ఉద్యోగులను వేరుగా చూడాలని ఎవ్వరు చేసే పనులు వారు చేస్తారని అన్నారు,ఇలాగే యూట్యూబ్ ఛానల్, సోషల్ మీడియాలో తనకు నచ్చిన విదంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేక్షించారాని అన్నారు

## రంగంపేట శివలీలా గ్రామైఖ్య మహిళ సంఘంఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలు

వీర్నపల్లి ప్రభాత వార్త:
మండలంలోని రంగంపేట గ్రామంలో మంగళవారం రోజు శివలీలా గ్రామైఖ్య మహిళా సంఘుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి పథకంలో భాగంగా కోటి మంది మహిళ మణులను కోటీశ్వరులను చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శారద్యంలో మహిళ సంఘాలకు పావలా వడ్డీని విడుదల చేసిన సందర్భంగా గ్రామంలోని 25 గ్రూప్ ల సభ్యులు కలసి గ్రామ దేవతలకు బోనాలు తీయడం జరిగిందాని అన్నారు ఈ సందర్భంగా మహిళలు మండలం, గ్రామంలో అధికంగా వర్షాలు కురిసిన పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉంటు ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ దేవతలకు పూజలు చేసినట్లు తెలిపారు ఇట్టి బోనాల పండుగ లో అంకమల్ల సంతోష, రాయిని సుమలత, భూక్య రాంబి, ఎస్ మల్లవ్వ, పని మానవ్వ, పంబాల రేణుక, అజ్మీరా కవిత, సుతరి దేవాలక్ష్మి ్మ, పంబాల భార్గవి, గుండి మానవ్వ, రాయిని మాదవి, రాయిని రేణుక, లకావత్ రామ,ఎ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్,డైరెక్టర్ నందగిరి శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు



దేవరాజు,రంగంపేట మాజీ సర్పంచ్ లింగం,మాజీ ఎంపీటీసీ పంబాల రేణుక హనుమాన్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, ఎ ఎం సి డైరెక్టర్ జోగుల మంజుల కాంతయ్య,డైరెక్టర్ పెడతానపెల్లి చంద్రమోళి,మహిళ సంఘల సభ్యులు,గ్రామ మహిళలు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని బోనాల ఊరేగింపును విజయవంతం చేయడం జరిగింది

## విద్యా సంస్థల బంద్ విజయవంతం




ఇల్లంతకుంట,(ప్రభాతవార్త
వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ బుధవారం విజయవంతమైంది.ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రయివేట్ కళాశాలలు పాఠశాలు మూసివేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలన్నారు.మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని తెలిపారు.విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారి చందు గౌడ్,పున్ని పవన్,దొమ్మాటి శ్రీహరి,గుంటి రాజు , జామచెట్టి ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



తంగళ్ళపల్లి ప్రభాతవార్త:
.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా తంగళ్లపల్లి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి)వారు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య,ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని అన్నారు.జీవో నెంబర్ 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు.రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి అందజేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీరామ్ అశోక్, పర్కాల రవీందర్, బండి ఉపేందర్,పోకల కిరణ్,కొక్కుల బాలరాజు,సుధీర్ కుమార్,జక్కని శ్రీనివాస్,మధుసూదన్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో ఉపయోగం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త
మహాలక్ష్మి ్మ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ్మ పథకం విజయవంతంగా కొనసాగుతున్నది. 2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి ్మ పథకం అమల్లోకి చేయగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సంబరాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో బస్సులు నిర్వహించే సంస్థలు లేవని గుర్తు చేశారు. తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని వెల్లడించారు. జిల్లాలోని మహిళలు దాదాపు 20 నెలల కాలంలో మూడు కోట్ల ఉచిత టికెట్లపై ప్రయాణం చేశారని వెల్లడించారు. దీంతో వారికి 110 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు!! మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో



ఆదా అవుతున్న డబ్బులను పిల్లల ఆరోగ్యం, ఉన్నత చదువులు, పొదుపు ఇతర మార్గాల్లో పెట్టాలని సూచించారు. మహాలక్ష్మి ్మ పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కు కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న స్థలాన్ని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు మహిళలు 200 కోట్ల ఫ్రీ టికెట్స్ పై ప్రయాణం చేశారని, వాటి విలువ రూ.6,680 కోట్లు అని ఆర్టీసీ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న పలువురు మహిళలను కలెక్టర్, డీఎంలు, అధికారులు సన్మానించారు. మహాలక్ష్మి ్మ ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ ప్రకాశరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అధితి అధ్యాపకులు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిది అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ బుధవారము ఒక ప్రకటనలో తెలిపారు.తెలుగు2, ఇంగ్లీష్1,కంప్యూటర్ సైన్స్ 3, కామర్స్ 2. పోస్టులు ఉన్నట్లు తెలిపారు. పీజీ సబ్జెక్ట్ లలో 55 శాతం, మరియు ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 26 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పిహెడు, నెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వీటికి సంబంధించిన ఇంటర్వ్యూలు ఈనెల 30న ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల లో ఉదయం 10:00 జరగనున్నట్లు తెలిపారు అభ్యర్థులు ఒరిజినల్స్ సర్టిఫికెట్స్ తో ఇంటర్వ్యూస్ కి హాజరు కావాలని కోరారు.

# ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు చదువే ఆయుధం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

*వేములవాడ రూరల్ ప్రభాతవార్త*

లింగంపల్లి, హన్మాజీపేట ప్రభుత్వ పాఠశాలలలో ఆకస్మిక తనిఖీవేములవాడ రూరల్ ప్రభాతవార్త విద్యార్థుల ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు ఆయుధమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హన్మాజీపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? అనే వివరాలను ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ తరగతి గదిని పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. నిరుపయోగంలో ఉన్న గదులను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అందుబాటులో ఉన్న డెస్క్ ల వివరాలు ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న తీరును పరిశీలించారు, ఎక్కడా లేని విధంగా మధ్యాహ్న భోజనం తయారీ కోసం గ్యాస్ సిలిండర్ లు సమకూర్చడం జరిగిందని, విద్యార్థుల కోసం





నాణ్యమైన భోజనం ప్రతీ రోజూ సిద్ధం చేయాలని సూచించారు. తరగతి గదుల్లో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులను ఆదేశించారు. హన్మాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పలు గణితం ప్రశ్నలు బోర్డు మీద రాసి సమాధానాలు రాయించి, వారి సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతీ ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి చదువే ముఖ్యమైన ఆయుధమని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. పాఠశాల ప్రాంగణంలోని కంప్యూటర్ ల్యాబ్, స్టోర్ రూమ్, అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించారు. కంప్యూటర్ ల్యాబ్ లో అన్ని కంప్యూటర్ లు, గ్రంథాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీ ఖచ్చితంగా గ్యాస్ సిలిండర్ మీద చేయాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల లోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల నమోదు, హాజరు వివరాలపై ఆరా తీశారు. 1 వ తరగతి గది పక్కన కొంత ఎత్తులో గోడ నిర్మించి, రేకులతో పైకప్పు వేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడా కంటే ఎక్కువ ఉన్న డెస్క్ లను అవసరమైన వేరే ఇతర పాఠశాలలకు పంపించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు

# ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల అభివృద్ధికి వరం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

*చందుర్తి జులై 23 ప్రభాతవార్త*

ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల అభివృద్ధికి వరం లాంటిదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా శుభోదయ గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల, విత్తనాల దుకాణాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారన్నారు, ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇందిర మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు..అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పేద్దపీఠ వేయడం జరుగుతుందని తెలిపారు..గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం మహిళా సంఘంలను ఏ మాత్రం





పట్టించుకోలేదని చివరికి నాలుగు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు..మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.గత పాలకుల హయాంలో నిరక్ష ్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు.. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.చందుర్తి మండలం రాజకీయంగా ఎంతో తోడ్పాటున అందించిందని తెలిపారు.. నర్సింగాపూర్ గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించానని దానితోపాటు నియోజకవర్గ పరిధిలో 10 సబ్ స్టేషన్లను మంజూరు చేసినట్లు తెలిపారు..2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 84 కోట్లు, 202526 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు...4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి ్మ పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణించారని తద్వారా 6680 మేర కొట్లుమహిళలు అదా అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శేషాద్రి, ఎంపీడీవో రాధా, రజిత జిల్లా వ్యవసాయ అధికారిని అబ్జల బేగం, మండల వ్యవసాయ అధికారి అనుష ఏపీఓ ప్రదీప్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి కళాజ్యోతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు శ్రీనివాసరెడ్డి, గొట్టే ప్రభాకర్, పులి సత్యం, మ్యాకల గణేష్, సంతపురి బాలు, శ్రీమన్నారాయణ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్కల దాడిలో లేగదూడ మృతి

*చందుర్తి జులై 23 ప్రభాతవార్త*

చందుర్తి మండలం బండపల్లిగ్రామానికి చెందిన కటకం మల్లిఖార్జున్ అనే రైతుకు చెందిన లేగ దూడలపై బుధవారం తెల్లవారుజామున పిచ్చికుక్కలు దాడి చేయడంతో ఓ లేగ దూడ మృతి చెందగా, మరో లెగ దూడ తీవ్ర గాయాలతోకొట్టుమిట్టాడుతోంది. పిచ్చికుక్కల దాడిలో లేగదూడ మృతి చెందడంతో రైతుకు సుమారు రూ.15వేల వరకు నష్టంం వాటిల్లిందని వాపోయారు. గ్రామంలో కుక్కల బెడదతో తీవ్రంగా ఉందని దీంతో ఇబ్బందులు పడుతున్నామని,అధికారులు దృష్టి సారించి కుక్కల నియత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు,

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

*ప్రభాతవార్త కొనరావుపేట*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాలకార్ బాలాజీ కోరారు ధర్మారం గ్రామంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడా. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి విజయకేతనం ఎగురవేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గోపాటి సురేందర్రావు సిరికొండ శ్రీనివాస్ కృష్ణ స్వామి పురుషోత్తం రావు రామచంద్రం. మోత్కు మోహన్ జింక వెంకటి శ్రీనివాస్ రెడ్డి రాములు తిరుపతి వెలిశాల రవీందర్ శంకర్ జయ శ్రీ జితేందర్ రెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త



## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి

*చందుర్తి జులై 23 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేతమైన 42!! బీసీ రిజర్వేషన్లను చేపట్టి ముందుకు వెళుతున్న క్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు బీసీ రిజర్వేషన్లు 42 శాతం తొమ్మిదవ షెడ్యూల్లోకి తీసుకరాలేమని ప్రకటించడం శోచనీయమని జోగాపూర్ మాజీ ఎంపీటీసీ మ్యాకల గణేష్ అన్నారు, బుధవారం ఆయన చందుర్తి లో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు, దేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసపేతమైన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఇప్పటికైనా గవర్నర్ బీసీ బిల్లును ఆమోదించాలన్నారు, తెలంగాణ తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను అడ్డుకోవాలని చూస్తే బీసీలు ఊరుకోరన్నారు,ఇప్పటికైనా బిజెపి అధిష్టానం బీసీ రిజర్వేషన్లను ఆమోదించాలన్నారు, లేనిచోరానున్న రోజుల్లో దేశంలో బిజెపికి బీసీలు గుణపాఠం చెప్తారన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

*చందుర్తి జులై 23 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు, చందుర్తి లో పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు, నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను అభివృద్ధిని గ్రామాల్లో వివరించాలన్నారు, గ్రామాల అభివృద్ధికి వచ్చే నిధుల్లో 80 శాతం వరకు కేంద్ర ప్రభుత్వమే అందిస్తోందనన్నారు, గరీబ్ కళ్యాణ్ యోజన కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు 5 కిలోల ఉచిత బియ్యం, ఉపాధి హామీ పథకం, రైతులకు ఎరువులు, అంగన్‌వాడీల ద్వారా పౌష్టిక ఆహారం వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అల్లాడి రమేష్, మార్త సత్తయ్య, పొంచేట్టి రాకేష్ పెరిక గంగరాజు చిలుముల హనుమయ్య చారి, చింతకుంట గంగాధర్, లోకోజి సతీష్ , గడి కొప్పుల జీవన్, మటకం మల్లేశం, చింతకుంట సాగర్, అయోధ్య పర్శరాములు, బద్దం తిరుమలరెడ్డి, కొక్కుల నరేష్, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చందుర్తి లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

*చందుర్తి జూలై 23 ప్రభాతవార్త*

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ చందుర్తి లో విజయవంతం అయింది, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18,19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరికాదన్నారు,పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత సంవత్సరాల తరబడి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్ల బకాయిలో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైయిన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు, కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పోరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు,

# ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మహిళలకు అసలైన గౌరవం

### కలెక్టర్ పమేలా సత్పతి



*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందించడం వారికి దక్కిన అసలైన గౌరవమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా బుధవారం కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతోమంది విద్యార్థులు, చిరు ఉద్యోగులు, కూలీలు, పట్టణంలో పాలు కూరగాయలు అమ్ముకునే మహిళలకు ఎంతగానో ఆర్థిక వెసులుబాటును కల్పించిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ ఖర్చు ఆదా చేసుకుని లబ్ధి పొందాలని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ అద్దె బస్సులకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలను యజమానులుగా చేయడం గొప్ప విషయమని అన్నారు. అద్దె బస్సుల విధానం ద్వారా మహిళలకు ప్రతినెలా ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత పథకాలు అమలు చేస్తూనే వారిని ఆర్థిక సాధికారత దిశగా తీసుకెళ్తున్నందుకు సాటి మహిళగా ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తే సమాజంలో మరింత గౌరవప్రదంగా ఉంటారని సూచించారు. కరీంనగర్ రీజియన్ లో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల 83 లక్షల ప్రయాణాలు చేశారని, 201.82 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఆర్టీసీలో మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం వల్ల వారికి ఆర్థికంగా ఉపయోగకరంగా ఉందని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీకి కావలసిన సహకారం అందిస్తున్నామని తెలిపారు. బస్టాండ్లలో ఎలాంటి ఘటనలూ జరగకుండా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర సేవలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. బస్టాండ్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ని పరిశీలించారు. అనంతరంఆర్టీసీ కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు మాట్లాడుతూ కరీంనగర్ రీజియన్ లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు 244 బస్సులు ఉన్నాయని తెలిపారు. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం నూతనంగా బస్సులు కొనుగోలు చేసిందని, అద్దె ప్రాతిపదికన కూడా బస్సులను పెంచిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విజయవంతంగా ఎటువంటి అసౌకర్యమూ లేకుండా మహాలక్ష్మి పథకాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. పథకం అమలుకు కృషి చేస్తున్న ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. ఆర్టీసీ బస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్.భూపతిరెడ్డి పి.మల్లేశం , డిపో మేనేజర్ విజయ మాధురి, పిఓ సత్యనారాయణ, ఏవో శంకరయ్య,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఆటపాటలతో విద్యను బోధించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి





చిన్నారులకు ఆటపాటల ద్వారా స్వయంగా విద్యను బోధించారు. వారితో మమేకమై గేయాలు పాడించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అంగన్వాడి కేంద్రాలలో నెలవారి సిలబస్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం వేడివేడిగా ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు, ఎత్తు తూచాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని ఎన్ఆర్సికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ప్రాథమికోన్నత పాఠశాల సందర్శన: చామనపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించాలని అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని, మెలకువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యాశాఖ యాప్ లో ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని తెలియజేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలోనూ బుధవారం బోధన అమలు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన: చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఆరోగ్య మహిళ, ఆయుష్మాన్ భారత్ రిజిస్టర్ లను పరిశీలించారు. అన్ని సౌకర్యాలు ఉనన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళ పరీక్షలు వేగవంతం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత, మెడికల్ ఆఫీసర్ మనోహర్ పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

### ఒకరు మృతి..

### పలువురికి తీవ్ర గాయాలు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా వద్ద బుధవారం ప్రధాన రహదారిపై ఆగి ఉన్న లారీని కారుఅతివేగంతో ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న పలువురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా, వెంటనే క్షతగాత్రులను కరీం నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, మన్నె రాఘవ(22) అనే యువకుడు (హైదరాబాద్ వాస్తవ్యులు) చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యు ల ఫిర్యాదు



మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# కరీంనగర్ వార్త

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

### విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ హాస్టళ్లను సందర్శిస్తున్నామని, హాస్టల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలోని దుకాణాలను అసలైన లబ్ధిదారులకు అందించామని అన్నారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యుడు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భగత్ నగర్లో కేటాయించిన కమ్యూనిటీ భవన నిర్మాణ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించాలని సభ్యులు కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని, కరీంనగర్ బస్టాండ్ ఆవరణలో లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం, నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి పొందేందుకు రుణాలు ఇవ్వాలని సభ్యులకు కోరారు. ఈ అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆరెల్లి రాములు, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ఏసిపిలు వెంకటస్వామి, శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మేడి మహేష్, తడగొండ నర్సింబాబు, ఎలుక ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఇద్దరి మృతి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి రిజర్వాయర్లో బుధవారం చేపల కోసం వెళ్లిన ఇద్దరు వ్యకులు సయ్యద్ ఫిరోజ్ (52), సయ్యద్ రిజ్వాన్ (20) ఇద్దరు వ్యక్తులు ప్రమాద వశాత్తు నీటిలో జారిపడి మునిగి మృతి. కరీంనగర్ కు చెందిన సయ్యద్ ఫిరోజ్ (52) తన తమ్ముడి కొడుకు అయిన సయ్యద్ రిజ్వాన్(20) అనే ఇద్దరు వ్యక్తులు ఎల్ఎండి రిజర్వాయర్ లోకి చేపలు పట్టేందుకు వెళ్లగా, చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు రిజ్వాన్ నీళ్లలోకి పడి మునిగిపోవడంతో అతన్ని కాపాడేందుకు ఫిరోజ్ కూడా నీళ్ళలోకి దిగి కాపాడే ప్రయత్నంలో ఇద్దరు మునిగిపోయారు. స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వెంటనే సంఘటనా స్థలికి సీఐ సదన్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్ లు చేరుకొని ఇద్దరి మృతదేహాలను బయటకు తీసిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో.. పొరుగు రాష్ట్రాల 147 ఓట్లు తొలగింపు

**ఇంక 500ఓట్లు పలు వార్డులలో ఉన్నట్లు.. ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: దేశంలో ప్రతి పౌరునికి ఉన్న అత్యంత శక్తివంతమైన పౌరహక్కులలో ఓటు హక్కు అత్యంత ప్రధానమైనది. ఓటు హక్కుతోనే భారత ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు ఎక్కడైన ఒకే ఓటు కల్గి ఉంటాడు. ఆ సమయం వచ్చినప్పుడు ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకునే హక్కు ఉంటుంది. అలాంటిది కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యాపార కేంద్రంలో అనేక ఉపాధి సంస్థల్లో చాలా సంవత్సరాలుగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, జార్ఖండ్ ప్రాంతాలకు చెందిన వివిధ వృత్తులలో వేలాది మంది ఇక్కడ పనులు చేసుకుని ఉపాధి పొందుతున్నారు. అన్యం పుణ్యం తెలియని ఈ ఉపాధి కార్మికులకు అక్కడ వారి స్వరాష్ట్రంలో అక్కడ ఓటు వేయాలని.. బ్రతకడానికి వచ్చిన ఇక్కడ ఓటు వేయాలని వారిలో అలాంటి ఉద్దేశాలు ఎక్కడ లేవు. ఇక్కడ కిరాయిలు తీసుకుని జీవిస్తున్న పొరుగు రాష్ట్రాల ఉపాధి కార్మికులు ఇక్కడి పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వారికి అనుకూలంగా ఉన్న వార్డులలో పొరుగు రాష్ట్రాల కూలీలను ఇక్కడి ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేయించుకున్నారు. ఒక్కొక్క ఇంటిలో 14ఓట్లు మొదలుకుని, 28 ఓట్ల వరకు నమోదు చేసుకున్న ఇండ్లు ఉన్నాయని, అన్ని ఆధారాలతో భారతీయ జనతా పార్టీకి చెందిన జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు గతంలోనే ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎన్నికల కమీషన్ అధికారులు కరీంనగర్ జిల్లా కలెక్టర్, హుజురాబాద్ ఆర్డీవో, జమ్మికుంట తహసిల్దార్‌లకు విచారణకు ఆదేశించారు. విచారణ జరిపిన అధికారులు 201 ఓటర్లపై ఫిర్యాదు చేయగా, విచారణ జరిపిన అధికారులు ఇప్పటికే 147 మందిని తొలగించినట్లు జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. అయినప్పటికి ఇటీవల బిజెపి నేత రమారెడ్డి ప్రజావాణిలోని జిల్లా కలెక్టర్‌కు తిరిగి ఫిర్యాదు చేయడంతో విచారణకు కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో 6వార్డులలో ఇతర రాష్ట్రాల పౌరులకు ఇక్కడ అధార్‌కార్డు లేకున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆధార్‌కార్డు ఆధారంగా ఓటు హక్కు పొందినట్లు ఓటర్ జాబితా లిస్టులో నమోదైన పేర్లు ఇంద్రేష్, బబితాదేవి ఈ ఇద్దరు ఉత్తరప్రదేశ్‌కు చెందినవారే. యూపికి చెందిన 14మంది పేర్లు ఒక వార్డులోని ఒక ఇంటిలో ఉన్నట్లు ఫిర్యాదులో బిజెపి నేత పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా జమ్మికుంట మండలం, పరిసర గ్రామాల నుండి ఉపాధి రిత్య పిల్లల చదువుల దృష్ట్యా చాలా కాలంగా జమ్మికుంటలో పలు వార్డులలో కిరాయికి ఉన్న ప్రజల పేర్లతో ఆ ఇంటిలోనే పదుల సంఖ్యలో ఓటర్ లిస్టులో పేర్లు నమోదు చేసుకున్నట్లు ఇటీవల బయటపడ్డాయి. ఇక్కడ కిరాయికి ఉండి, మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు పొందిన వారికి వారి వారి సొంత గ్రామాలలో అక్కడ కూడా ఓటు హక్కు ఉండడంతో అధికార యంత్రాంగం ఓటర్ నమోదు మాత్రమే చేయగల్గుతున్నారు. కానీ, మృతి చెందిన వారి పేర్లు, రెండు, మూడు చోట్ల పేర్లు నమోదైన వారి పేర్లు పరిశీలించి, తొలగించడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో మరో 500మంది బయట రాష్ట్రాలకు చెందిన వారి ఓట్లు నమోదై ఉన్నట్లు ఎన్నికలు సమీపిస్తున్న వేళ పలు ఆరోపణలు వస్తున్నాయి. ఈ సంఘటనపై జమ్మికుంట తహసిల్దార్‌ను ప్రభాతవార్త ప్రశ్నించగా.. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

**తహసిల్దార్ వివరణ..**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో బయటి ప్రాంతాల వారికి ఓటు హక్కు కల్గి ఉన్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు పై అధికారుల ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందని, 201 సభ్యులపై వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలన జరిపి 147 మందిని తొలగించడం జరిగిందని ఎమ్మార్వో వెంకటరెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. చాలా కాలంగా సంవత్సరాల తరబడి ఇక్కడ ఉపాధి పొందుతూ, ఒక ఇంటిలో కిరాయికి ఉంటున్న కుటుంబం భారత పౌరుడు అయి ఉండి, మరెక్కడ ఓటు హక్కు లేకుండా ఉంటే ఇక్కడ ఓటు హక్కు నమోదు చేసుకునే అవకాశం ఉందని తహసిల్దార్ వెల్లడించారు. కొత్తగా వచ్చిన ఫిర్యాదులపైన విచారణ కొనసాగుతుందని తహసిల్దార్ తెలిపారు. ఇంక ఎమైన ఆధారాలతో విషయాలు తమరి దృష్టికి వస్తే విచారణ జరిపి ఓటర్ లిస్టులను తొలగిస్తామని ఎమ్మార్వో వెంకటరెడ్డి తెలిపారు.

# ఎఐఎస్ఎఫ్ పిలుపుమేరకు.. విద్యాసంస్థల బంద్ విజయవంతం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:* రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేరుకుపోయిన చిరకాల సమస్యలను పరిష్కారించాలంటూ విద్యాసంస్థల్లో విద్యార్థులకు తక్షణమే మౌళిక సదుపాయాలు కల్పించాలంటూ ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో బుధవారం విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కెశబోయిన రాం యాదవ్, లద్దునూరి విష్ణులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వం విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారించాలని రాం డిమాండ్ చేసారు. తక్షణమే ప్రభుత్వ హాస్టల్‌లలో కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేసారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు మాసాలు కావస్తున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్‌తో పలుచోట్ల విద్యార్థులు చనిపోయినప్పటికి ప్రభుత్వం వారి తల్లిదండ్రులను పట్టించుకోలేదని, తక్షణమే ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసాయి. ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థలో చదువుకోవడానికి తరగతి గదులు, మరుగుదొడ్లు శుభ్రంగా లేవని, మధ్యాహ్న భోజనం ఆరుబయట చేయడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాం తీవ్రంగా దుయ్యబట్టారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి, అపరిష్కృత సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకువస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేస్తామని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని వామపక్ష విద్యార్థి నాయకులు వాపోయారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఏఐఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నేతలు యండి అజీమ్, రాంపెల్లి రోహిత్, రాహుల్, ఆర్ ఆవినాష్, జె శశి, ఈ గణేష్, పి వికాస్ గణేష్, రాజేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.





# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తేనే కేసులా?.

**బీ ఆర్ ఎస్ ఎన్ఆర్ఐ నేత వాళ్ళ హరీష్ రెడ్డి......**

**గోదావరిఖని,ప్రభాత వార్త:....** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల హరీష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోషల్ మీడియాలో కేసులు చెల్లవని తెలిసినా కేవలం ప్రజలను భయపెట్టడానికే ఈ చర్యలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్త గతంలో బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ చేసిన ఫిర్యాదు పై ఈ నెల 16వ తేదీన గోదావరిఖని ఒకటో పట్టణ పోలీసులు నోటీసులు అందజేయగా వాటికి వివరణ ఇచ్చేందుకు పోలీస్ స్టేషన్ కు హరీష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ నాయకులు అసభ్యంగా మాట్లాడినా కేసులు నమోదు చేయలేదు. కానీ, ఇప్పుడు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తేనే కేసులు పెడుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని హరీష్ రెడ్డి మండిపడ్డారు.రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన మేము కూడా ఒక బుక్కు పెట్టుకుంటాం… వారి పేరు నమోదు చేసి వడ్డీతో సహ చెల్లిస్తాం అని హరీష్ రెడ్డి హెచ్చరించారు. పోలీసులు విచారణకు పిలిచినప్పుడు తాను హాజరై సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్న ఆయన, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించినందుకే అక్రమ కేసులు పెడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. సోషల్ మీడియా కేసులు చెల్లవని తెలిసిన అక్రమ కేసులు నమోదు చేస్తూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. ఇప్పటివరకు హైదరాబాద్,గోదావరిఖనిలో 10 కేసులు నమోదయాయని వీటిని చట్టబద్ధంగా న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.



# హుజూరాబాద్ వార్త



# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఒడితల ప్రణవ్

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డివిజన్ పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తాయన్న భారీ వర్షాల పట్ల వాతావరణ శాఖ హెచ్చరికలతో హుజూరాబాద్ డివిజన్‌లోని అన్ని మండలాల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని, వరద వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అధికారులను కోరారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేసుకోవాలన్నారు. పలు ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, పిడుగులు పడుతున్న చోట్ల పంట పొలాలకు వెళ్లిన రైతులు ఆ సమయంలో ఎక్కడ కూడా చెట్ల కిందికి వెళ్లారాదని, నేరుగా పరిసరాలలోని ఇండ్లకు చేరుకోవాలని ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. ఒక్కసారిగా కురుస్తున్న వర్షాలకు వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల వల్ల విషజ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, ఇండ్లలో నీటి గుంటలు, నిల్వనీరు ఎక్కడ లేకుండా చూసుకోవాలని ప్రణవ్ సూచించారు. బుధవారం నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపిడివోలు, రెండు మున్సిపాలిటీల కమీషనర్‌లతో ప్రణవ్ మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయానికి వెళ్లే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కరెంట్ స్తంబాలు ఇతరత్ర విద్యుత్ సరఫరా అయ్యే స్విచ్‌లు, మోటర్లు ఆన్ ఆఫ్ వద్ద అప్రమత్తంగా ఉండాలని ఒడితల ప్రణవ్ విజ్ఞప్తి చేసారు.

# బడి బ్యాగు భారం కావొద్దు

*గంగాధర, ప్రభాత వార్త..*

మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు ప్రత్యేక చొరవ తో అన్ని విషయాలను కవర్ చేస్తూ బడి బ్యాగు కేవలం మూడు కిలోలు ఉండేలా కొత్త పుస్తకాలను గట్టుభూత్కూర్ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఇచ్చారు. దీంతో విద్యార్థులు ప్రతిరోజు మూడు కిలోలు మాత్రమే ఉండే బడి బ్యాగ్ తో ఏ ఇబ్బంది లేకుండా విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం గట్టు బూత్కూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పాఠ్య పుస్తకాలకు సంబంధించిన బ్యాగు పది కిలోలు ఉండడంతో విద్యార్థులకు భారంగా మారి ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. బడి బ్యాగు తేలికగా ఉండేలా చర్యలు తీసుకున్న ఎంఈఓ ప్రభాకర్ రావును ఎమ్మెల్యే అభినందించారు. బడి బ్యాగ్ మూడు కిలోలు మాత్రమే ఉండేలా వినూత్నంగా ఆలోచన చేసిన ఎంఈఓ ప్రభాకర్ రావును సన్మానించారు.

# విశ్రాంతి కార్మికుల మెడికల్ కార్డు పునరుద్ధరణకు చివరి అవకాశం

**గోదావరిఖని, ప్రభాతవార్త,** సింగరేణి విశ్రాంత కార్మికులు, వారి సతీమణులు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకునేందుకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు ఆర్జీ 1 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది నవంబర్‌లో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో 494 మంది అందజేయలేదన్నారు. పాక్షి కంగా లైవ్ సర్టిఫికెట్ సమర్పించిన ఉద్యోగులు 745 మంది అని తెలిపారు. కార్డు రెన్యువల్ చేయించుకోకపోతే వారికి వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత ధ్రువపత్రాలను ఆన్ లైన్‌లో సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం ఆర్జీ 1 ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్‌లో సంప్రదించాలని తెలిపారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ్ష కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కమాన్ పూర్ మండలం రొప్పికుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, జడ్పి హెచ్ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, పీహెచ్‌సి సబ్ సెంటర్, కమన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల భవితా కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్ పూర్ మండలంలో లిజిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగశాల, గ్రంథా లయాలను ప్రారంభించారులి. ఐ.ఎఫ్.పి.బీ. ప్యానెల్స్ ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించిన ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి చాలా కీలకంగా ఉంటుందని, బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. గణిత ప్రయోగశాల వివిధ పరికరాల పనితీరును తెలుసుకొని గణిత ఉపాధ్యాయుని కలెక్టర్ ప్రశంసించారు. గ్రంథాలయం లోని పేద పుస్తకాలను గమనించి ఆధునికరణ కోసం లేటెస్ట్ బుక్స్ అందిస్తామని తెలిపారు. పేరపల్లి ప్రాథమిక పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. సకాలంలో పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమాన్ పూర్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రొంపికుంట పాఠశాలలోనే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులకు న్యాయమైన ఆహారాన్ని అందించాలని, ప్రతి విద్యార్థికి రీడిరగ్ విత్ మీనింగ్ రావాలని సూచించారు. రొప్పికుంట గ్రామంలో 208 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా, 55 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, 153 ఇండ్లు పెండిరగ్ ఉన్నాయని, శ్రావణమాసంలో మంచి ముహుర్తాలు ఉన్నందున లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని, (పీ.ఎం.ఏ.వై.జి) యాప్ లో ఇందిరమ్మ లబ్ది దారులను త్వరగా నమోదు చేయాలని ఎంపిడిఓను కలెక్టర్ ఆదేశించారు. ఫీవర్ సర్వే ఎలా జరుగుతుంది, బరువు, ఎత్తు తక్కువ పిల్లలు ఎంతమంది ఉన్నారు వంటి వివరాలను పేరపల్లి పల్లె దవాఖానాలో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. కమాన్‌పూర్ పిహెచ్‌సి సందర్శించిన కలెక్టర్ అసంక్రమిత వ్యాధుల పై మండలంలో ప్రణాళిక ప్రకారం సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. టీబీ కేసులకు సంబంధించి మరోసారి సమగ్ర కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. పి.హెచ్.సి లో ఔట్ పేషెంట్ సేవలు పెంచాలని అన్నారు. తేలు ,పాములు కుడితే, కుక్కలు , కోతులు కరిస్తే అందించాల్సిన మందుల స్టాక్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఎక్కడ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ మంథని డాక్టర్ రవి సింగ్, కమాన్ పూర్ ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి మారుతి, పంచాయతీరాజ్ ఏఈ జగదీష్, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, డిఈ దస్తగిరి, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సంగీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి

### సిఅండ్ఎండి ఎన్.బలరాంకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విజ్ఞప్తి

### సిఅండ్ఎండిని కలిసిన బిఆర్ఎస్, టిబిజికెఎస్ ప్రతినిధి బృందం



**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఅండ్ఎండి ఎన్.బలరాంను మాజీ మంత్రి, టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి కొప్పుల ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండిని ఎన్.బలరాం నాయక్‌ను మాజీ మంత్రి, టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గడిచిన సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డులో హయ్యర్ సెంటర్‌కు రిఫరల్ అయిన వారిని అన్ ఫిట్ చేయకపోవడం, విధులకు అనుమతించకపోవడం వలన ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, వైద్యశాలల్లో బిపి, షుగర్‌తోపాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. సింగరేణి పరిశ్రమను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు ప్రారంభించడానికి తక్షణమే కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో అవసరమైన యంత్రాలను తక్షణమే కొనుగోలు చేసి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుకు కృషి చేయాలని అన్నారు. పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఉత్పత్తి లక్ష ్యసాధనలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. సింగరేణి సంస్థ మనుగడకు, అభివృద్ధికి దోహదపడే పలు ఇతర రంగాలపై దృష్టి పెడుతున్నట్లు సింగరేణి సిఅండ్ఎండి వివరించినట్లు తెలిపారు.క ర్మిక సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే ఉత్పాదకత పెంచుకోవాలని వివరించారు. గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి వెంటనే వాటా చెల్లించాలని ప్రతిపాదించగా ఆయన గతం కంటే ఎక్కువ లాభాలే వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, కోరుకంటి చందర్, పుట్ట మధు, దుర్గం చిన్నయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ౘెర్మన్ కోలేటి దామోదర్ గుప్త, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి పాల్గొన్నారు.

# సబ్బితం వాటర్ ఫాల్స్ అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షనీయం

### ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

### సబ్బితం యూత్ కాంగ్రెస్ నాయకులు కందుల అశోక్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** సబ్బితం వాటర్ ఫాల్స్ అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షనీయమని సబ్బితం గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు కందుల అశోక్ తెలిపారు. సబితం వాటర్ ఫాల్స్‌ని గత ప్రభుత్వం పూర్తిగా నిరక్ష ్యం చేసిందని, దీంతో దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోకుండా ఉందని తెలిపారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సబితం వాటర్ ఫాల్స్ సందర్శించిన ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి అద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన ప్రకారం ప్రస్తుతం రూ.6కోట్లు కేటాయించడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి దీన్ని రాష్ట్రస్థాయిలో ఒక మంచి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తానని హామీ ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# పెద్దపల్లి వార్త

## 50వ డివిజన్‌లో ఘనంగా ఆషాడ మాస బోనాలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం కార్పొరేషన్ 50వ డివిజన్‌లో తాజా మాజీ కార్పొరేటర్ గన్మక్కుల మహాలక్షి ్మ తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడ మాస బోనాలు బుధవారం జరిగాయి. ఈ బోనాల మహోత్సవంలో తాజా మాజీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, తాజా మాజీ కార్పొరేటర్లు పాతపల్లి ఎల్లయ్య, పొన్నం లక్ష ్మణ్ గౌడ్ పాల్గొన్నారు. డివిజన్‌లోని మహిళలు ప్రతీ ఒక్కరూ బోనం పట్టుకొని వచ్చారు. ఆట పాట నడుమ ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్వేష్, రాజుతోపాటు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా, లేకున్నా గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

### తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు



**గోదావరిఖని, ప్రభాతవార్త.** పదవి ఉన్నా, లేకున్నా ముస్త్యాల గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష ్యమని తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. ముస్త్యాల గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో బోర్ ఏర్పాటుకు బుధవారం ఆమె భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మంచినీటికి ప్రజలు అవస్థలు పడుతుండటంతో గ్రామంలో బోర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి కోరినట్లు తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దీంతో జిఎం ముస్తాల గ్రామంకు బోర్ మంజూరు చేశారని పేర్కొన్నారు. సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించిన చర్యలు తీసుకున్న మంత్రి శ్రీధర్‌బాబు, జిఎం డి.లలిత్ కుమార్, సివిల్ డిపార్ట్ మెంట్ వరప్రసాద్‌కు, అధికారులు వసంత్ కుమార్ రవిలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుందిళ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, అంజయ్య, మాజీ వార్డు మెంబర్ రక్షిత్, మొగిలి తదితరులున్నారు.

## జూలపల్లి లో వనమహోత్సవం

*జూలపల్లి,ప్రభాతవార్త:*

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి,మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి,వైద్య సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళల్లో ఆనందోత్సవాలు

**మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**200 కోట్ల మంది ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారు**
**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించడంతో మహిళల్లో ఆనందోత్స వాలు వెల్లి విరుస్తున్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకురాష్ట్రంలో మహిళలకు 6,680 కోట్ల రూపాయల విలువైన 200 కోట్ల మహిళా ఉచిత బస్ ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిబస్ లలో ఉచితంగా ప్రయాణం కల్పించామన్నారు. మహిళల ఉచిత బస్ ప్రయాణ సేవలను కేటీఆర్, హరీష్ రావు లు జీర్ణించు కుంటలేరని, ఇంటి ఆడబిడ్డను గౌరవించని వారినుండి అంతకన్నా ఎక్కువగా ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. మహిళలు ,విద్యార్థులు ఉచిత బస్సులను విద్యా, ఉద్యోగాలు, జీవనోపాధి, దైవ దర్శనాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 6,700 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఉచిత బస్ ప్రయాణం కోసం విడుదల చేశామని రాబోవు రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమమే ప్రాధాన్యత అంశంగా పాలన అందిస్తా మన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళ లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానించి, విద్యార్థులకు బహు మతులను అందజేశారు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాస్, మండల తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్ నాయకులు మావురం రాములు కునమల్ల రాజశేఖర్ నల్లల అఖిల్ పురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ కడారి శంకర్ ముధం తిరుపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బి సి రిజర్వేషన్లపై బిజెపి వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు**
**గుంటి స్వరూప శ్యామ్**



**చొప్పదండి ప్రభాతవార్త,** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఢిల్లీలో బీసీ రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని జాతీయ బిసి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్ డిమాండ్ చేశారు. బీసీలకు 42!! రిజర్వేషన్ల పై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు న్యాయపరమైన అంశాలపై అవగాహన లేదని పూర్తి అజ్ఞానంతో వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించి. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం సాధ్యం కాదను కున్నప్పుడు అసెంబ్లీ బిజెపి శాసనసభ్యులు బిల్లుకు ఎందుకు మద్దతిచ్చారు...? ఎందుకు యూటర్న్ తీసుకుంటున్నారో చెప్పాలని ప్రశ్నించారు. దీంతో బిజెపికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలిసి పోయింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బీసీల లిస్టులో కేంద్రంలోని ఓబీసీల జాబితాలో ముస్లింలు ఉన్నారు కదా. ఈ అంశంపై బీజేపీ ఎందుకు మాట్లా డరు అని ప్రశ్నించారు. తమిళనాడు 1994 నుంచి 69!! రిజర్వేషన్లు అమలవుతున్న విషయం బిజెపి ప్రభుత్వా నికి తెలీదా. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకోవాలి. లేదంటే బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక వైఖరి మార్చుకోకపోతే తెలంగాణలోని బీసీలంతా ఏకమై బీసీ వ్యతిరేక పార్టీలను భూస్థాపితం చేస్తాం అని డిమాండ్ చేసారు

# ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త,**ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన లో భాగంగా చొప్పదండి మండల తహసిల్దార్ నవీన్ కుమార్ కు మెమోరాండం అందించారు. ఈసందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ డీఎలను వెంటనే ప్రకటించాలని,పిఆర్సిని తక్షణ అమలు చేయాలని,010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు అందించాలని,కేజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ములకల కుమార్ మాట్లాడుతూ 5571 పిఎస్ హెచ్ఎంపోస్టులు మంజూరు చేయాలని, జూనియర్ లెక్చరర్ పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్లకు40!! వాటాను పునరుద్ధరించాలని,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీవితాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ సముద్రాల అంజయ్య, కాని గంటి రాజమౌళి,యుటిఎఫ్ మండల ధ్యక్షులు ఎల్లయ్య, డిటిఎఫ్ మండల అధ్యక్షులు గుర్రాల శ్రీనివాసరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్,టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు యామ తిరుపతి,జిల్లా కార్యదర్శి రామస్వామి,సంగనభట్ల సురేందర్,ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# టై బెల్టులకు ఆర్థిక సాయం అందజేత



**గంగాధర,ప్రభాత వార్త..** మండలం కేంద్రం లోని గర్శకుర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన ఐడి కార్డులు మరియు టై, బెల్టులు కొనుగోలు చేయడానికి మాజీ వార్డు మెంబర్ చిందం ఆంజనేయులు రూ. 10 వేల నగదును ఆ పాఠశాల హెచ్ ఎం క్రిష్ణవేణికి అందించారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు తన మిత్రులతో కలిసి ఆర్థిక సహాయం చేసినట్లు చిందాం ఆంజనేయులు వివరించారు. ఆర్థిక సహాయం చేసిన ఆంజనేయులుకు టీచర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్ప సురేందర్, గజ్జల శ్రీనివాస్, మిట్టపల్లి గణేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డు ఆధ్యాత్మిక భజన లో హనుమాన్ భజన మండలి



**చొప్పదండి ప్రభాతవార్త,** కరీంనగర్ నగరంలోని కళాభారతిలో ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ సల్వాజి ఈగంటి గ్రూప్ కల్చరల్ ఆర్గనైజేషన్ కళా రవళి సోషియోకల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ రికార్డు ఆధ్యాత్మిక భజన ప్రదర్శన కార్యక్రమంలో చొప్పదండి పట్టణంలోని హనుమాన్ భజన మండలిసభ్యులు పాల్గొని వారి ప్రదర్శనను నిర్వహించారు ఈ సందర్భంగా పలువురి ప్రశంసలు పొందారు ప్రపంచ రికార్డును సాధించడంలో భాగస్వాములు అయినందుకు ఆనందంగా ఉందని హనుమాన్ భజన మండలి ఉత్తమ గాయకులు చీకట్ల లచ్చయ్య తెలిపారు తమ బృందము ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# చొప్పదండి వార్త



## చొప్పదండిలో ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం.

చొప్పదండి ప్రభాతవార్త,




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చొప్పదండి మండల కమిటీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మణికంఠ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చొప్పదండిలోని అన్ని పాఠశాలలను, జూనియర్ కళాశాలను బంద్ నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలియజేశారు, అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో కనీసం మరుగుదొడ్లు కూడా సరిగా లేని పరిస్థితి ఉంది చొప్పదండి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కు కనీసం బస్సు సౌకర్యం లేక విద్యార్థులు మూడు కిలోమీటర్లు నడిచి వెళుతున్న పరిస్థితి ఉంది వారికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు మండల చదువుతున్న విద్యార్థులందరికీ ఫ్రీ బస్సు పాసులను ప్రభుత్వమే అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ నిఖిల్, శ్రీశాంత్, సిద్ధార్థ, సాయి చరణ్, అశ్వన్ కుమార్, జాన్సన్, ఓంకార్, అభిరామ్, గణేష్, శంకర్ పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డు ఆధ్యాత్మిక భజన లో జ్ఞాన సరస్వతి సేవాదళ్

చొప్పదండి ప్రభాతవార్త,



కరీంనగర్ నగరంలోని కళాభారతిలో ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ సల్వాజి ఈగంటి గ్రూప్ కల్చరల్ ఆర్గనైజేషన్ కళా రవళి సోషియోకల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ రికార్డు ఆధ్యాత్మిక భజన ప్రదర్శన కార్యక్రమంలో చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పాల్గొని వారి ప్రదర్శనను నిర్వహించారు ఈ సందర్భంగా పలువురి మండలాలను పొందారు ప్రపంచ రికార్డును సాధించడంలో భాగస్వాములు అయినందుకు ఆనందంగా ఉందని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు అన్నారు ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృందం నాయకులు రమాదేవి గుర్రం జయప్రద భీమనాతిని విజయలక్ష్మి గుర్రం విజయలక్ష్మి గుర్రం కవిత పెంచికల రమాదేవి బుర్ర లావణ్య గుర్రం అరుణ శెట్టిపల్లి సరళ కట్ల మల్లేశ్వరి ఈ పురం లావణ్య అడిగొప్పుల పద్మ గుర్రం తిరుమల అల్లం హరిత గాజుల రమాదేవి గుర్రం పద్మ పెద్ది శారద పాత రమాదేవి ఉష్కే జనమ్మ దోలక్ రాజు పలువురు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారం కోరకు తహసీల్దార్ కు వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ కృష్ణ చైతన్య మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన పాఠశాలల విద్యా, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరకు తహసీల్దార్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమములో డిటియఫ్, టిఎస్ యూటియఫ్, టిపి టియఫ్ జగిత్యాల జిల్లా సెక్రటరీ చింత మోహన్ ప్రసాద్, తపస్ బాధ్యులు చిరంజీవి, టీపీటీఫ్ మండల బాధ్యులు రాజగోపాల్, కృష్ణ రాజన్ తదితరులు పాల్గొన్నారు...

# కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమంతంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. పొంగుతున్న వాగులు, చెరువులు, నదిలోకి వెళ్ళొద్దని తెలిపారు. సెల్ఫీలు, రీల్స్ చేయడానికి వెళ్ళొద్దని పటిష్ట పర్యవేక్షణ చేయాలని అనుమతి లేదని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. వర్షంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, సెల్ టవర్లు, చెట్ల కింద నిలబడరాదని విద్యుత్ ప్రమాదం జరిగే ఆవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు తదితర వాటిని తాకరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా చెట్లు కొమ్మలు, వాహనాలు, భవనాలపై విద్యుత్ తీగలు పడే ప్రమాదం ఉండడంతో అలాంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రెయినేజీ, నాలాలు పొంగిపొర్లే ప్రాంతాలు, వరద పారుతున్న సందర్భాలలో పిల్లలను వెళ్లకుండా నియంత్రణ చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, చెరువుల వద్దకు పిల్లలు, పెద్దలు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. పశిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్నవారు సురక్షి త ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సహాయం కోసం లేదా ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9030632608కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు పిడుగు పడే సమయాల్లో జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కారుమబ్బులు కమ్ముకుని, భారీ శబ్దాలు, కళ్ల మిరుమిట్లు గొలిపే మెరుపులు, శబ్దాలు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిడుగుపాటుకు ప్రజలు, పశువులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉండే వారు పిడుగు పాటుకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని , ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక కుండా ఇంటిపట్టునే ఉండాలని తెలిపారు.



**పిడుగుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని, లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదని తెలిపారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదన్నారు. పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదని, భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలని అన్నారు. పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది కాబట్టిముడుచుకుని కూర్చోవాలన్నారు. మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుందని వివరించారు. స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలని, షవర్ స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదని, ఇంటి తలుపులు, కిటికీలను మూసి ఉంచాలన్నారు. ఎక్కువగా పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే కార్మికులు , నీటి గొట్టాలు బిగించే సిబ్బంది, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని జాగ్రత్తలు పాటించి ప్రాణాపాయం నుండి బయట పడాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.

### ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని సూచించారు.....అత్యవసర సమయంలో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712658129 నంబర్ ను సంప్రదించాలని అన్నారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న మరో 3 రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలెవ్వరూ లోతట్టు




ప్రాంతాలను, చెరువులు, కుంటలను గోదావరి, ప్రాణహిత నదులను చూడడానికి వెళ్లకూడదని, వెళితే ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 58129 ను సంప్రదించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావం ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్పీ తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు కింది సూచనలు పాటించాలని ఎస్పీ కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదన్నారు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదన్నారు. రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలన్నారు. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదన్నారు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదన్నారు. వాగులు వంకలు బ్రిడ్జి లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదన్నారు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదన్నారు.

# మత్తడి దుంకుతున్న బయ్యారం పెద్దచెరువు

*బయ్యారం,జూలై23,ప్రభాతవార్త:*

మండలంలోని కాకతీయుల కాలంనాటి బయ్యారం పెద్దచెరువు బుధవారం మత్తడి దుంకుతుంది. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో పందిపంపులవాగు, మసివాగు, కొంగరవాగులు ఉధృతంగా ప్రవహించడంతో పెద్దచెరువులో నీటి సామర్థ్యం 16.5 అడుగులకు చేరి అలుగుపై నుండి నీరు పారింది. మంగళవారం ఒక్కరోజు వచ్చిన వర్షంతో 4.5అడుగులకు చేరి మొత్తం 16.5అడుగుల నీటి సామర్థ్యంతో బయ్యారం



చెరువు నిండుకుండలా ఉంది. దీంతో మండలంలోని రైతులు తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖానానల ఏర్పాటు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రేగొండలో పల్లె దవాఖాన ప్రారంభోత్సవం**

*రేగొండ జూలై 23 ప్రభాతవార్త :*



గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పల్లెలల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. నియోజకవర్గంలోని పల్లెలల్లో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఇన్చార్జ్ డాక్టర్ శ్రీదేవి మేడం, మెడికల్ ఆఫీసర్ హిమబిందు, సూపర్వైజర్లు రాము, సుధా, వినోదలక్ష్మీ ్మ, ఏఎన్ఎం యాదలక్ష్మి ్మ, ఆశా వర్కర్స్ సుభద్ర, స్వప్న, రజిత, ఇందిరాదేవి, హసీనా, కోమల, పవిత్ర, జరీనా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, నాయకులు మ్యకల బిక్షపతి, మోడెం ఉమేష్ గౌడ్, పున్నాం రవి, పట్టేం శంకర్, మైస బిక్షపతి, గండి తిరుపతి, మైస సంజీవ్, కోలేపక సాంబయ్య, రొంటాల సదయ్య, జంగేటి సుధాకర్, ఎండి శాబీర్, పొన్నగంటి వీరబ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏఈవోలకు, కృషి సఖిలకు సహాజ వ్యవసాయంపై శిక్షణ

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై23,ప్రభాతవార్త:*



జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు, కృషి సఖిలకు సహాజ వ్యవసాయంపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలోని రైతువేధికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు, సహజ వ్యవసాయ పద్ధతులు, కృషి సఖి విధి విధానాలు, బయో ఇన్పుట్ వనరుల కేంద్రం ఏర్పాటు, నేల ప్రాముఖ్యత, అనేక అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్.ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ నాగరాజు, ఏడిఎ టెక్నికల్ మురళి, టెక్నికల్ వ్యవసాయ అధికారి జావిద్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, రైతు మాస్టర్ ట్రైనర్ జైపాల్‌రెడ్డి, 15క్లస్టర్ల ఎఈవోలు, 15క్లస్టర్‌ల కృషి సఖిలు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మరో మైలు రాయి

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ ప్రభాతవార్త

ప్రజా పాలనలో గత 18నెలల్లో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మహాలక్ష్మి పథకం 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి మరో మైలురాయిని నెలకొల్పుకున్న సందర్భంగా మంథని బస్ స్టేషన్ లో మహిళలతో కలిసి బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఏ ప్రదేశానికైనా ఉచితంగా వెళ్లే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మేనిఫెస్టోలో పెట్టిన మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఈ సందర్భంగా మహిళల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను ఇందిరా క్రాంతి పథకం ద్వారా కోటీశ్వరులను చేసేందుకు గాను కాంటిన్లు, కుటీర పరిశ్రమలు, ఆర్టీసీలో అద్దె బస్సులు నడుపుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించిందని అన్నారు. అంతే కాకుండా మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు మంజూరు ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఈఆర్సి సలహాదారు కాచే శశిభూషన్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, యూత్ పట్టణ అధ్యక్షుడు ప్పెటరి రాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్, కాసిపేట బాపు, డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య,నాయకులు నితీష్, శైలేందర్, పెద్ద సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ పెద్దపల్లిలో విజయవంతంగా జరిగింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీత, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయిరాంలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపుగా 18 నెలల కాలం అవుతున్నప్పటికీ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని



డిమాండ్ చేశారు. అదేవిధంగా రూ.8 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టేందుకు విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు అదేవిధంగా గురుకులాలకు, జూనియర్ కాలేజీలకు, హాస్టల్స్ కు పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో నడుస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉందని, వెంటనే పక్కా భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మెస్ కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని, లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్త దేశవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మామిడిపల్లి అరవింద్, ఆర్నకొండ ఆదిత్య, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, మధూకర్, నితిన్, వినయ్, రాజు, అరవింద్, మనోహర్, నరేష్ , శివ, ఎఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా నాయకులు ప్రణయ్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

గోదావరిఖని, ప్రభాతవార్త.

వామపక్ష విద్యార్థి సంఘాల విద్యా సంస్థల బంద్ గోదావరిఖనిలో విజయవంతం అయ్యింది. పట్టణంలోని పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనగా, కొన్నింటిని విద్యార్థి నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇప్పటికి విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం దుర్మార్గం అన్నారు. విద్యాశాఖ మంత్రి లేకపోగా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో ఉన్న సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని తెలిపారు. పకడ్బందీగా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీని ఫలితంగా కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుండి ఆర్థిక దోపిడీ చేస్తున్నాయని అన్నారు. అందాల పోటీలు అటహాసంగా నిర్వహించడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉన్నాయి కానీ విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి మాత్రం ఎందుకు దృష్టి సారించడం లేదని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఇప్పటి వరకు కూడా పూర్తిస్థాయిలో స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులకు అందజేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ అధికారంలోకి వచ్చే ముందు విద్యార్థులకు 5 లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామన్నారని, ఇప్పుడు ఆ హామీ ఎక్కడ కూడా ఊసేత్తాడం లేదన్నారు. విద్యార్థులందరికీ కూడా ఉచిత బస్



సౌకర్యం కల్పించాలని, సంక్షేమ రెసిడెన్షియల్ హాస్టల్స్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు ఇంటర్ నుండి పై చదువులు చదివే ప్రతి ఒక్కరికి కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లోకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, నాయకులు సూర్య ఉన్నారు.

# బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీపీసీ గేట్ నెంబర్ 2వద్ద తెలంగాణ స్టేట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ యూనిట్ అధ్యక్షులు బండారి కనకయ్య బిఎంఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లూరి పురుషోత్తం, వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ దాసరి రాజు కుమార్, కోశాధికారి లెక్కల పవన్, ఆర్గనైజర్ కంద లోకనాథం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ హరి రాజిరెడ్డి, సెక్రటరీ మేకల సదానందం, సత్యనారాయణ తదితరులున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి 3 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి 3 రోజుల జైలు శిక్ష పడిరది. గత కొద్ది రోజులుగా రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 6 గురిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు బుధవారం హాజరు పరిచినట్లు ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. దీంతో జడ్జి 5 గురికి 10వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న రెండవ సారి పట్టుబడిన బొంకూరి శ్యాంసుందర్‌కు 3 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.

# మంథని వార్త

## ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

మంథని ప్రభాతవార్త



ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న పేదోడి సొంతింటి కల నెరవేరలేదని, ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద సగం నిధులు ఇస్తున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మభ్యపెడుతుందని ఆయన వివరించారు. పేద ప్రజల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికలకు ముందే వెంటనే మంథని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టులు వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త



విద్యుత్ షాక్ తో మేక మృతి చెందిన సంఘటన బుధవారం మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఖానాపూర్ గ్రామానికి చెందిన పర్ష బాపు కు సంబంధించిన మేకలను నర్ర లస్మయ్య మేపుతున్నాడు. గ్రామంలోని నెతేట్ల మల్లయ్య కు సంబంధించిన పొలం వద్ద కరెంట్ తీగ ప్రమాదవశాత్తు మేక పైన పడటంతో మేక అక్కడికక్కడే మృతి చెందింది. మేకల కాపరి లస్మయ్య తృటిలో ప్రమాదం భారి నుండి తప్పించుకున్నాడు. సుమారు 17వేల విలువ గల మేక మృతి చెందడంతో బాధితుడు పర్ష బాపు రోదిస్తున్నాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని బాధితుడు బాపు కోరారు. కరెంట్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని గతంలో పొలం యజమాని మల్లయ్య చెప్పినప్పటికీ విద్యుత్ శాఖ వారు పట్టించుకోలేదని, విద్యుత్ శాఖ వారు స్పందించి ఉంటే ప్రమాదం తప్పి ఉండేదని మల్లయ్య, గ్రామస్తులు పేర్కొన్నారు.

## వర్షానికి కూలిన పేద మహిళ ఇల్లు.

ప్రభాతవార్త కొనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన పేద మహిళ ఇల్లు కూలి దిక్కుతోచని స్థితిలో ఉంది మండల కేంద్రానికి చెందిన పులి మరియా అనే మహిళ ఇల్లు అకాల వర్షానికి కూలి పోవడంతో నిరసురాలయింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇల్లుకూలిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉంది. రాత్రిపూట వేరే ఇంటిలో పడుకోవడంతో ప్రమాదం తప్పింది. ఒంటరిగా ఉంటున్న మరియా ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## వ్యక్తి అనుమానాస్పద మృతి

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగిలో వ్యక్తి అనుమానాస్పద మృతి చోటు చేసుకుంది.కోరుట్ల నుండి వేములవాడ వెళ్లే ప్రధాన రహదారి రుద్రంగి గ్రామంలోని నందివాగు బ్రిడ్జి వద్ద చిర్రం వెంకటి (52)అనే వ్యక్తి మంగళవారం జగిత్యాల్ లోని బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు పైన పడి ఉన్నాడని.అలా వెళ్లిన వ్యక్తి బుధవారం తెల్లవారు జామున నందివాగు బ్రిడ్జి వద్ద శవమై కనిపించాడు. అటుగా వెళ్లిన వాహనదారులు ఇది గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంకటిని శుభకార్యానికి తీసుకు వెళ్లిన యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.ఇట్టి మరణం పై అనుమానం ఉన్నది అని పిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.సంఘటన స్థలానికి ఎస్.ఐ, బి. శ్రీనివాస్ చేరుకొని ఇది ప్రమాదమా లేక ఎవరైనా చంపి పడవేశారా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ కు అన్యాయం

*తిరుపతి గొల్లపల్లి, ప్రభాతవార్త*

:బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే అన్యాయాన్ని జలదోపిడిని అడ్డుకొని తీరుతామని వదిలి పెట్టే ప్రసక్తే లేదని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణలో జరుగుతున్న జలదోపిడి పైగొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గోదావరిలో తెలంగాణ వాటాను దోచుకోవటానికి చంద్రబాబు, రేవంత్ రెడ్డి చేసుకున్న చీకటి ఒప్పందాల గురించి వివరించారు.పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్టే పోలవరంబనకచర్ల లింకు ప్రాజెక్టు అని పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతూ తెలంగాణ యొక్క గోదావరి జలాలను ఆంధ్ర కు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడాలన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి చంద్రబాబు నాయుడు, బిజెపి



ప్రభుత్వంతో అంటకాగుతూ పదవిని కాపాడుకుంటున్నారని మండిపడ్డారు.తక్షణమే గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ లక్షల మంది విద్యార్థులతో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు నేరెళ్ల మహేష్ అవుల సాయి,రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

*,ఎండపల్లి ప్రభాతవార్త*

కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయులు బాలగంగాధర్ తిలక్ ,అలాగే చంద్రశేఖర్ అజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మ హక్కు, దాన్ని సాధించి తీరుతా అని బ్రిటిష్ పాలనపై దండెత్తిన ధీరుడు, స్వదేశీ ఉద్యమం, సామూహిక బహిరంగ గణేష్ ఉత్సవాలతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని రగిలించిన స్వాతంత్ర్య సమరయోధుడు బాల గంగాధర్ తిలక్ అని అలాగేచంద్రశేఖర్ అజాద్ నిర్బంధాలను తన జీవితంలో ఒప్పుకోని అమరవీరుడు ఆజాద్ చంద్రశేఖర్.మీ ఒంటిలోని రక్తం మరగకుండా ఉంటే, మీ నరాలలో ప్రవహించేది నీరు మాత్రమే, యువతలోని ఉత్తేజం



మాతృదేశం కోసం ఉపయోగపడకుంటే అది నిస్తేజమే అని నినదించిన ధీరుడు.ఆజాద్ చంద్రశేఖర్ అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్ ఉపాధ్యక్షుడు తిరుపతి,సభ్యులు రాజేందర్,సుధీర్, ప్రశాంత్, కిట్టు తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*



ఆసరా,వికలాంగుల పెన్షన్ ల పెంపు కొరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 27 న నిర్వహిస్తున్న వికలాంగుల సన్నాహక సదస్సు ను విజయవంతం చేయాలని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నురుగు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఆసరా,వికలాంగుల,ఇతర పింఛన్ల పెంపు కొరకు నిర్వహిస్తున్న సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, వికలాంగుల, ఆసరా పింఛన్లు పెంచాలని హామీ ఇచ్చిన నాటినుండి బకాయిలతో సహా చెల్లించాలన్నారు. ఏఐసిసి ఎన్నికల హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆదేశాలు జారీ చేయాలని అన్ని ప్రభుత్వ శాఖలలో క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం నాలుగు శాతం ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. ఎస్ఆర్డి జీవోను తక్షణమే ఇవ్వాలని డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని క్యారీ ఫార్వర్డ్ ఉద్యోగాలను భర్త చేయాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వికలాంగులు, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చి సన్నాహక సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, రాజయ్య, నరసయ్య, పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ శాఖ ఆధ్వర్యంలో ప్రయాణికులకు సన్మానం

*ధర్మపురి,ప్రభాతవార్త*

.తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుండగా, 200 కోట్లు ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక బస్టాండ్ ఆవరణలో నలుగురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ డిఎం కల్పన వివిధ శాఖల అధికారులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామ్ నర్సింహారెడ్డి , ఎస్సై ఉదయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,.అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు




## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

*గొల్లపల్లి, ప్రభాతవార్త*

: మండలంలోని చిలువకోడూరులో 15 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు,ప్రజలు టెంకాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న డ్రైనేజీ శిథిలాశిథిలావస్థకు చేరడం పూర్తిస్థాయి డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో 15 లక్షలతో అండర్ డ్రైనేజీ మరియు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు.నిధుల మంజూరుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి తిరుపతి గౌడ్ లకు నిదులు మంజూరు చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం నాగయ్య ,నక్క కొమురయ్య , మజ్జు ,దాసరి నారాయణ, కందుకూరి శ్రీనివాస్, అల్లాడి వేణు, రంగ నరసింహస్వామి, మహంకాళి శ్రీధర్, తాండ్ర స్వామి ముద్దం సాయికుమార్, విఠల లక్ష్మణ్ , శ్రీనివాస్, భీమయ్య. బద్రి రవి కూన రాజేందర్, గుండి బుజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఆరోగ్య కేంద్రంలో ని మెట్లకు గ్రిల్స్ పెట్టించాలని వినతి

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కి వెళ్లడానికి ఉపయోగించే మెట్లకు గ్రిల్స్ ఏర్పాటు చేపించాలని మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలోకి వచ్చే పేషెంట్లకు మెట్లు మెత్తగా ఉండడంతో వృద్ధులు, వికలాంగులు ఎక్కలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మెట్లకు గ్రిల్స్ మెట్లకు గ్రిల్స్ ఏర్పాటు చేపించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘం ఉపాధ్యక్షులు తాండ రాజయ్య, మండల అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు నేరెళ్ల ఆశయ్య, ప్రధాన కార్యదర్శులు అనంత శేఖర్ ,రెడపాక రాజేందర్, కోశాధికారి ఎస్ కే షేర్మియా, సభ్యులు మూగల రవి, కంటి భూపతి పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*ఎండపల్లి ,ప్రభాతవార్త,*



బారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ తెలిపారు,మండలంలోని నది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా వుండాలనీ.పశువుల, గొర్రెల కాపరులు ఆడవుల్లోకి వెళ్లకుండా చీకటి పడక ముందే గ్రామాల్లోకి చేరుకోవాలి. వాగుల్లో , నదులలో,ఈత కి వెళ్ళవద్దనీ,విద్యుత్ స్తంభాలను తాకవద్దనీ,విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉంటుందని,చాలా ఎత్తైన చెట్ల కింద నిలబడరాదు,ప్రమాదకరమైన పాత ఇళ్లలో ఉండవద్దని అత్యవసర పరిస్థితుల్లో 100 కి కాల్ చేయండి అని ఈ సందర్భంగా మండల ప్రజలకు ఎస్సై ఉమాసాగర్ సూచించారు

## జిల్లా స్థాయి క్రీడల్లో విజయం సాధించిన పాఠశాల విద్యార్థి

*ధర్మపురి, ప్రభాతవార్త.*

అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని మెట్పల్లి లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ధర్మపురి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి ముస్కు విశాల్ పరుగు పందెం విభాగంలో విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచాడు.9 వ,తరగతి చదువుతున్న విశాల్ క్రీడా పోటీల్లో పాల్గొని 600 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. హన్మకొండలో ఆగస్టు 3 న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుండగా స్థానిక పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, ఉపాధ్యాయులతో కలిసి విశాల్ ను అభినందించి షూస్ ను పంపిణీ చేశారు.



# మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. శ్రీలత, కమీషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తనిఖీలో భాగంగా కమీషనర్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ (దిదిగివిళీ)లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్లోని "షీ టీం" కార్యాలయాన్ని సందర్శించి, వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. వారి రికార్డులను పరిశీలించారు. భరోసా సెంటర్ సభ్యులతో కూడా మాట్లాడి, ఇటీవల వారు సేవలు అందించిన కేసుల వివరాలను, అలాగే "భూమిక" ద్వారా బాధితులకు అందించే కౌన్సిలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని ఈ సందర్భంగా నూతన కానిస్టేబుళ్లకు కమీషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటెనెన్స్, పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేసిన పోలీస్ కమిషనర్, ఇన్స్పెక్టర్ పి. శ్రీలతతో పాటు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సైలు డి. మనీషా, సిహెచ్ రాజన్నతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సిపి గౌష్ ఆలం,

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతినే ప్రమాదం, చెరువులు, వాగులు పొంగి పొర్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు.

**పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు:**

మండలాల స్థాయిలో పోలీసు సిబ్బంది గ్రామాల ప్రజలకు సహాయంగా అందుబాటులో ఉంటారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులకు తగిన సూచనలు ఇవ్వబడ్డాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న, కూలే అవకాశమున్న భవనాల్లో నివసించవద్దని హెచ్చరించారు. వర్షపు నీరు ఇండ్లలోకి చొచ్చుకురాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.



**ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు:**

వాగులు, నదులు, చెరువులు, కాలువలు, రిజర్వాయర్ల వద్దకు వెళ్లకూడదు. చేపల వేట, సెల్ఫీలు తీయడం, ఈతలు కొట్టడం వంటి కార్యకలాపాలకు తాత్కాలికంగా విరమించాలి. చెట్ల కింద, పాడైపోయిన భవనాల కింద నిలవరాదు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లను తాకరాదు.

**వాహనదారులకు సూచనలు:**

వర్షాల సమయంలో రోడ్లపై గుంతలు నీటితో కనిపించకుండా ప్రమాదాన్ని కలిగించవచ్చు. జాగ్రత్తగా, నెమ్మదిగా ప్రయాణించండి. చిన్న బ్రిడ్జీలు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్నపుడు వాహనాలతో దాటకూడదు.

**తల్లిదండ్రులకు విజ్ఞప్తి:**

గోదావరి నది పరివాహ ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులు తమ పిల్లలు, యువకులు నదుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలి. అత్యవసర సహాయం కోసం:ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 నంబర్‌కి కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చు. పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.

## పొరండ్ల లో చోరీకి పాల్పడిన దొంగలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పొరండ్ల గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గ్రామంలోని తాళాలు వేసి ఉన్న ఇండ్లు టార్గెట్ గా సుమారు 5 ఇండ్లలో భారీ చోరీకి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు. గ్రామానికి చెందిన చందనం సుగుణ, మామిడిపల్లి తిరుపతి, మామిడిపల్లి అంజన్న అనే ముగ్గురి ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడిన దొంగలు ఇంటి,బీరువా తాళాలు పగలగొట్టి దాచుకున్న బంగారం ఆభరణాలు, వెండి వస్తువులతో పాటు నగదును దొంగిలించారు. బుధవారం తెల్లవారుజామున తమ ఇండ్లలో దొంగతనం జరిగినట్లు గుర్తించిన బాధిత కుటుంబాలు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన తిమ్మాపూర్ సిఐ జి సదన్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలోని చోరీకి గురైన ఘటన స్థలాలను పరిశీలించి, క్లూస్, ఆధారాలు సేకరించి బాధిత కుటుంబాలతో మాట్లాడి వివరాలు సేకరించారు. బాధిత కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఓ పత్రిక ప్రకటన ద్వారా బుధవారం తెలిపారు. రాష్ట్రంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని సూచించారు. మానేరు పరిక ప్రాంతాలకు ఎవరు చేపల వేటకు వెళ్ళవద్దని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు నివాసం ఉండవద్దన్నారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, వర్షాల కారణంగా ముంపు గ్రామాలు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. జిల్లా అధికారులు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని సూచించారు. అధికారులు ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ముంపు గ్రామాలలోని ఇళ్లలోకి నీళ్లు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రజలకు సమస్యలు ఉన్నచోట కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అక్కడికి వెళ్లి తమవంతుగా సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితి ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్ద పీట

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ఆర్టీసి సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు...బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మరో మైలురాయిని అధిగమించిన నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన సంబరాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళలను, విద్యార్థులను ప్రభుత్వ విప్ సన్మానించారు...అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణించారని తద్వారా 6680 మేర కొట్లుమహిళలు అదా అయ్యిందని తెలిపారు..ఇందిరమ్మ రాజ్యంలో చాలా వరకు మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మిగిలిన డబ్బులను ఆదాచేసుకుని వాటి ద్వారా చిట్టీలు వేస్తున్నామని మహిళలు చెప్పడం ప్రజా ప్రభుత్వానికి గర్వకారణం అన్నారు..వేములవాడలో డిపో పరిధిలో 6 మండలాల పరిధిలో మహిళా ప్రయాణికులు సుమారు 1 కోటి 55 లక్షల మంది ప్రయాణం చేశారని తద్వారా 57 కోట్ల 66 లక్షలు రూపాయలను హాదా చేసుకున్నారని ప్రతిరోజు సంఘటన 26,330 మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. మహిళలకు 500 కే ఉచిత సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు..రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు...గత పది సంవత్సరాలలో



బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు..అనాడు ఆర్టీసీ సంస్థ సంక్షోభంలో ఉండేదని కానీ ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ డిపోల్లో ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి తెలిపారు.. బస్సు ప్రయాణాలు జరగడం వలన చిరు వ్యాపారులకు, కిరాణా దుకాణ దారులకు ఎంతో మేలు జరుతుందన్నారు..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తొలినాళ్లలో మహిళను అవమానపరిచేలా మాట్లాడినా కెటిఆర్,హరీష్ రావు వారిని చులకనగా చూస్తూ మాట్లాడారని అన్నారు.. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసి 200 కోట్ల ప్రయాణాలు చేశారని ఇప్పుడు కేటీఆర్ , హరీష్ రావు ఏమంటారని విప్ ప్రశ్నించారు.. ఇప్పటికైనా కెటిఆర్ హరీష్ రావు మహిళలు క్షమాపణ చెప్పాలని ఈ పథకం దిగ్విజయంగా కొనసాగడం పట్ల వారు ప్రభుత్వానికి అభినందలు తెలపాలని సూచించారు..మహిళలు దర్జాగా ఆర్టీసి బస్సులు తమ స్వంత వాటిగా భావించి ప్రయాణాలు చేస్తున్నరని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి తిప్పాపూర్ బస్టాండ్ కి నూతన శోభ సంతరించుకునేలా బస్టాండును తీర్చి దిద్దుతానని తెలిపారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,సిఐ వీర ప్రసాద్,డిపో మేనేజర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసి సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు జిల్లాలో 39 మంది అభ్యర్థులు హాజరవుతారని, సిరిసిల్ల లోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు చేపడుతామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ , చేతి గడియారాలు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్ తో కన్వీనర్ జేఎన్టీయూ హైదరాబాద్ కు పంపాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో ప్రతి బెంచ్ కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని, నిర్ణీత



సమయం ముగిసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, విద్యాలయం ఆవరణలో శానిటేషన్ పనులు చేపట్టాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎండీ సెస్ రామ సుబ్బారెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి రజిత, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు కలెక్టర్ ఆర్థిక సహాయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలోని ఇద్దరు క్యాన్సర్ బాధిత మహిళలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన స్వప్న , కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ మహిళలకు ఆర్థిక సహాయం అందజేశారు. కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళకు రూ. లక్ష సహాయం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన స్వప్న , రూ. 75 వేల ఆర్థిక సహాయం



చెక్కులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. తమ ఇబ్బందుల పై వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆయా మహిళల కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్..ముగ్గురి పై కేసు నమోదు.

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



ద్విచక్ర వాహనాల దొంగను అరెస్ట్ చేసి,ముగ్గురి పై తంగళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్తే సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా తంగళ్ళపల్లి మండలంలో ద్విచక్ర వాహనాలు దొంగతనం చేస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ ఉపేంద్ర చారి,సిబ్బంది దొంగలను పట్టుకోవడం జరిగింది అని తెలిపారు.సిరిసిల్ల పట్టణంలో బి వై నగర్ కు చెందిన ఆడెపు రవికుమార్ అనే వ్యక్తి మరో ఇద్దరితో కలిసి దొంగతనం చేస్తున్నాడు.ఇందులో ఇద్దరు వ్యక్తులను పట్టుకోగా ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడు.వీరు గత ఏడు నెలల నుండి తంగళ్ళపల్లి మండలం తో పాటుగా,ముస్తాబాద్,మాచారెడ్డి, సిరిసిల్ల,వేములవాడ లలో 10 ద్విచక్ర వాహనాలను దొంగలించారు అని తెలిపారు.దొంగలించిన వాహనాలను చందుర్తి,కరీంనగర్,సిరిసిల్ల సంబంధించిన వ్యక్తులకు తక్కువ ధరకు విక్రయించారు.దొంగతనం చేసిన బైక్ లను కొన్న వారి పై కూడా కేసు నమోదు చేసి వారి వద్ద నుండి బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 10 బైకులను స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తి ని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు.దొంగలను పట్టుకున్న తంగళ్ళపల్లి ఎస్సై,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,బాల నరసయ్య,కానిస్టేబుల్స్ నరేందర్, రామ్మోహన్, వికాస్ లను సిఐ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా వెహికల్స్ డాక్యుమెంట్ లేకుండా బండ్లు కొన్నట్లయితే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ద్విచక్ర వాహనాలకు కచ్చితంగా నంబర్ ప్లేట్లు ఉండాలని, బైక్ నడిపే వాళ్ళ వద్ద బైక్ కు సంబంధించిన డాక్యుమెంట్లు ఖచ్చితంగా ఉండాలని అన్నారు.

# సీనియర్ పాత్రికేయులకు సన్మానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సీనియర్ పాత్రికేయులకు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంతి అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సీనియర్ పాత్రికేయులను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భద్రాచలం, విశ్వనాథం, టి వి నారాయణ, మల్లికార్జున్, లక్ష్మణ్, జగదీష్ ,ముత్యం, మురళి, ఆనందం, ఇరుకుల ప్రవీణ్, మిట్టపల్లి కాశీనాథ్, సంతోష్, భాస్కర్, శేఖర్ మెమెంటో తో అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ ను భద్రాచలం శాలువా తో సత్కరించారు . ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మహేందర్, పరశురాములు, రామనాథం, శ్రీకాంత్, వేణు, శ్రీనివాస్, ప్రసాద్, బైరి మధు, సతీష్, దయానంద్, నగేష్, చిలుక సత్యం, రాజా రమేష్ తదితరులు పాత్రికేయులు పాల్గొన్నారు



# లంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్ కు సన్మానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా సంపత్ ఫిజికల్ డైరెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట ఎన్నిక అయినా సందర్భంగా బుధవారం వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రైవేట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు . టీఎస్ పేట అధ్యక్షులు అనిల్ గౌడ్ , సెక్రెటరీ దేవిద్జన్ , ప్రైవేట్ పేట అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మదన్, కార్యదర్శి బాలాజీ , సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామ శివారులో బుధవారం పేకాటరాయుళ్లను పట్టుకున్నట్లు ఎస్సై ఎన్. రమాకాంత్ తెలిపారు. ఆడుతున్నారు అని నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో తనిఖీకి వెళ్లగా ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతూ ఉండగా పట్టుకొని వారి వద్ద నుండి రూ.11,500 నగదు మూడు బైకులు, 2 సెల్ ఫోన్స్ స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా పేకాట ఆడితే కేసులు తప్పవని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో మండల వ్యాప్తంగా బిజెపి సత్తా చాటాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి బిజెపి నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మండల వ్యాప్తంగా బిజెపి బలమైన శక్తిగా అవతరించిందని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం పై ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని మండలంలో జరిగే స్థానిక సమర పోరులో బిజెపి అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలు ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు పథకాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలని కోరారు. సమావేశంలో సీనియర్ బిజెపి నాయకులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్ రెడ్డి, పత్తి స్వామి రాజ్, డాక్టర్ సత్యనారాయణ లతోపాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, మండల స్థాయి బూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిలక్,అజాద్ ల జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



స్వాతంత్ర సమరయోధులు విప్లవకారులు చంద్ర శేఖర్ ఆజాద్ మరియు బాలగంగాధర్ తిలక్ జయంతి కార్యక్రమాన్ని బిజెపి నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పూల మాలలు సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులని స్మరించుకోవడం , స్మరించుకునే అదృష్టం రావడం గర్వించదగ్గ విషయం అని చెప్పారు. స్వతంత్ర సమరయోధుల స్మరణ ఆధ్యాత్మిక జాతీయత భావాల వైపు నడిపించే పద్ధతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నాగసముద్రల సంతోష్,జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్యవ్వ, మామిడి హరీష్,రొండ్ల మధుసూదన్, అమ్ముల అశోక్,పినిశాశి అనిల్ పాల్గొన్నారు.

# విద్యార్థుల బోనాల సంబురాలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండల కేంద్రములో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం బోనాల సంబురాలు జరుపుకున్నారు.పోతరాజు విన్యాసాలతో,డప్పు చప్పుళ్లతో గ్రామ దేవత ఐన పోచమ్మ తల్లి చెంతకు బోనాలతో వెళ్ళి మొక్కులు చెల్లించారు.ఆశాడ మాసములో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, వైభవంగా పాడి పంటలతో విలసిల్లాలని తల్లిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ చంద్ర, రమణారెడ్డి, మధుసూదన్ రావు, ప్రదీప్ రెడ్డి, మంజుల, కవిత, లత, అనిల్ కుమార్, స్వప్న, సరిత సత్తయ్య, ఫయాజ్,నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార ఎరువుల దుకాణాల తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గజసింగవరం గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల దుకాణాలను జిల్లా సహకార సంఘ అధికారి రామకృష్ణ బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అదేవిధంగా గోరంటాల గ్రామంలో నిర్మిస్తున్న రైస్ మిల్లును పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, సీఈఓ రాజిరెడ్డిలు పాల్గొన్నారు.